# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 44, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం -03 - మే - 2025


## పాక్, బంగ్లాదేశ్, భారత్ మధ్య ఉద్రిక్తతలు... మారిపోనున్న క్రికెట్ క్యాలెండర్!




భారత్, పాక్, బంగ్లా మధ్య పెరిగిన ఉద్రిక్తతలు

ఆగస్టులో భారత్-బంగ్లాదేశ్ పరిమిత ఓవర్ల సిరీస్‌పై అనిశ్చితి

బంగ్లా రిటైర్డ్ ఆర్మీ అధికారి వివాదాస్పద వ్యాఖ్యలు కారణం

ప్రస్తుత పరిస్థితుల్లో భారత్-పాక్ మ్యాచ్‌లు జరిగే సూచనలు తక్కువ

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సెప్టెంబర్‌లో ఆసియా కప్ 2025 కూడా వాయిదా పడే అవకాశం

## నాకూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి




కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు బెదిరింపు కాల్స్

స్పీకర్‌కు వచ్చిన కాల్స్ గురించి అడగ్గా వెల్లడించిన సీఎం

బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం

మంగళూరు హిందూ కార్యకర్త హత్య నిందితులను పట్టుకోవాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ,:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సైతం తనకు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ యూటీ ఖాదర్‌కు గుర్తుతెలియని

## తెలంగాణలోని మదర్సాలపై రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు





- తెలంగాణలో అనుమతిలేని మదర్సాలు పెరుగుతున్నాయని ఎంపీ రఘునందన్ ఆరోపణ
- జిన్నారం మదర్సాల్లో బీహార్ విద్యార్థులు, బంగ్లాదేశీయుల ప్రమేయంపై అనుమానం వ్యక్తం
- మదర్సాల వివరాలు, నియంత్రణపై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడి
- విషయాన్ని గవర్నర్, కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళతానని ప్రకటన

# అమరావతి పనుల్ని పునఃప్రారంభించిన మోడీ

- అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ఆయన వర్చువల్ గా 18 ప్రాజెక్టులకు శంఖుస్థాపన
- పనులు సహా మొత్తం 58 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంఖుస్థాపన
- 49 వేల కోట్లు రాజధాని అమరావతి పనులకే కేటాయింపు
- 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు
- ఇంద్రలోకపు రాజధాని పేరు అమరావతి అని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని కూడా అమరావతేనన్నారు
- అమరావతి కేవలం ఒక నగరం కాదు, ఒక శక్తి
- దేశవ్యాప్తంగా నదుల అనుసంధాన కార్యక్రమం జరుగుతోంది




**అమరావతి,:** అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని నరేంద్ర మోడీ పునఃప్రారంభించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ఆయన వర్చువల్ గా 18 ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. ఇందులో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా అమరావతితో పాటు ఆంధ్రప్రదేశ్ కు అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అమరావతి రాజధాని పనులు సహా మొత్తం 58 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంఖుస్థాపన చేశారు. ఇందులో 49 వేల కోట్లు రాజధాని అమరావతి పనులకే కేటాయించారు. మరో 8 వేల కోట్ల విలువైన కేంద్ర ప్రాజెక్టులూ ఉన్నాయి. తల్లి దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిపై మిమల్ని



కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోడీ తన ప్రసంగం ప్రారంభించారు. అమరావతి పుణ్యభూమిపై నిలబడిన తనకు కేవలం ఒక నగరం కనిపించడం లేదని, ఓ స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓ కొత్త అమరావతి, ఓ కొత్త ఏపీ తనకు కనిపిస్తోందన్నారు. అమరావతి కేవలం కాంక్రీట్ నిర్మాణం కాదని, భారత ఆశల సౌధం కూడా అని మోడీ తెలిపారు. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు మోడీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రలోకపు రాజధాని పేరు అమరావతి అని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని కూడా అమరావతేనన్నారు. ఇది కాకతాళీయం మాత్రమే కాదు స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఆరంభం అన్నారు.

## సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలకు నోటీసులు

ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై వివరణ కోరిన కోర్టు


కేసు తదుపరి విచారణ మే 7కు వాయిదా




## హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

ఈ నెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పీఎస్‌ను ప్రారంభించనున్నారు

చెరువులు, కుంటలు, భూముల కబ్జా కేసులు ఇక నుండి హైడ్రా పోలీస్ స్టేషన్‌లోనే నమోదు




## సమ్మె వేళ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్.. రూ.20కే మెట్రో కాంబి టికెట్




హైదరాబాద్ నగర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త

రూ.20 ధరకే 'మెట్రో కాంబి టికెట్' ను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది

**హైదరాబాద్, :** హైదరాబాద్ నగర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని

## మోడీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఆపే దమ్ము ఎవరికీ లేదు




అమరావతి పనుల పునఃప్రారంభ సభలో మంత్రి నారా లోకేష్ ప్రసంగం

గత ప్రభుత్వ వైఖరిపై విమర్శలు, అమరావతి రైతుల త్యాగాలకు వందనం

ప్రధాని మోడీ సహకారంతో అమరావతి అభివృద్ధి ఆగదని ధీమా

పాక్ ఉగ్రదాడిపై తీవ్ర వ్యాఖ్యలు, కేంద్ర కులగణన నిర్ణయంపై హర్షం

రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయమని వెల్లడి

## అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా తయారవుతుంది... గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసింది : పవన్ కళ్యాణ్




అమరావతి రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్న పవన్

గత ప్రభుత్వం దివిసీమ ఉప్పెనలా అమరావతిని తుడిచి వేసిందని మండిపాటు

మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా

**అమరావతి,:** ఏపీ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ రాజధాని రైతులపై ప్రశంసలు కురిపించారు.

# భారత్ భారీ వ్యూహం.. పాక్‌కు కోలుకోలేని దెబ్బ!

- పాకిస్థాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత్ ప్రణాళికలు
- తాజాగా పాక్‌పై రెండు ఆర్థిక దాడులకు భారత్ ప్రణాళికలు చేసినట్టు సమాచారం
- 2022లో అంతర్జాతీయ వేదికపై పాకిస్తాన్‌కు కాస్త ఊరట లభించింది.
- భారత్ ప్లాన్ చేసిన చర్యల కారణంగా పాకిస్తాన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది
- పాక్‌తో వాణిజ్య సంబంధాలు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి
- భారీగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పాక్ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు

**రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం నిలిచిపోయింది**




ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటన భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను క్రియేట్ చేసింది. ఈ నేపథ్యంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పేలా భారత్ ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇక, తాజాగా పాక్‌పై రెండు ఆర్థిక దాడులకు భారత్ ప్రణాళికలు చేసినట్టు సమాచారం. కాగా, పాకిస్తాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత్ ప్రణాళికలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రేలిస్టులోకి పాకిస్తాన్‌ను తిరిగి చేర్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఉగ్రవాద కార్యకలాపాలకు ఆర్థిక సహాయాన్ని అరికట్టడంలో విఫలమయ్యే దేశాలను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో చేరుస్తుంది. గతంలో ఈ జాబితాలో ఉన్న పాకిస్తాన్‌ను తిరిగి అందులోకి చేర్చడం ద్వారా ఉగ్రవాదానికి నిధులు అందకుండా అంతర్జాతీయంగా ఆ దేశంపై ఒత్తిడి పెంచాలని భారత్ భావిస్తోంది. రెండో చర్యగా అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఇటీవల పాకిస్థాన్‌కు మంజూరు చేసిన 7 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక సాయ ప్యాకేజీ వినియోగంపై

# మూడేళ్ల తర్వాత అమరావతి సిటీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ మళ్లీ రావాలి

- అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ
- మోదీ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని ధీమా
- ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ఇటీవల కలిసినప్పుడు మోదీ చాలా సీరియస్ గా కనిపించారు: చంద్రబాబు
- నేటి రోజు ఏపీ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుందన్న సీఎం చంద్రబాబు.
- గతంలో అమరావతి పనులకు మోదీనే శంకుస్థాపన చేశారని వెల్లడి
- మళ్లీ ఆయన చేతుల మీదుగానే పునఃప్రారంభం అవుతున్నాయని వివరణ
- మోదీ కులగణన నిర్ణయం భేష్ అంటూ ప్రశంసలు




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రాత్మక విజయం సాధించిందని చంద్రబాబు గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉందని, ప్రధాని మోదీ అండతో దానిని తిరిగి గాడిలో పెడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నామని అన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

# పాక్, బంగ్లాదేశ్, భారత్ మధ్య ఉద్రిక్తతలు... మారిపోనున్న క్రికెట్ క్యాలెండర్!

న్యూఢిల్లీ,: భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఉపఖండ క్రికెట్ షెడ్యూల్‌ను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ఆగస్టులో జరగాల్సిన భారత్-బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సిరీస్, ఆ తర్వాత సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌పై ప్రస్తుతం నీలినీడలు కమ్ముకున్నాయి.

బంగ్లాదేశ్ పర్యటనపై సందేహాలు

షెడ్యూల్ ప్రకారం, భారత క్రికెట్ జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించి మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే, బంగ్లాదేశ్‌కు చెందిన ఓ రిటైర్డ్ ఆర్మీ అధికారి ఇటీవలే చేసిన తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పర్యటన జరుగుతుందా లేదా అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి సన్నిహితుడిగా భావించే రిటైర్డ్ మేజర్ జనరల్ ఏఎల్ఎం ఫజ్లుర్ రెహ్మాన్, భారత్ గనుక పాకిస్తాన్‌పై దాడి చేస్తే బంగ్లాదేశ్ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమించుకోవాలని, ఈ విషయంలో చైనాతో కలిసి సంయుక్త సైనిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో, "టీమిండియా బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ, ఇంకా ఏదీ ఖరారు కాలేదు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారత్ బంగ్లాదేశ్‌లో పర్యటించకపోవడానికి బలమైన అవకాశాలున్నాయి" అని సంబంధిత పరిణామాలను గమనిస్తున్న వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ పర్యటనను బహిష్కరించే అవకాశాలను కొట్టిపారేయలేమని, అయితే దీనిపై ఇంకా ఎటువంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది.

ఆసియా కప్ 2025 కూడా అనుమానమేనా?

కేవలం బంగ్లాదేశ్ పర్యటన మాత్రమే కాకుండా, 2025 ఆసియా కప్ టోర్నమెంట్ భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవలే కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తోంది. ఈ క్రమంలో పొరుగు దేశాలతో, ముఖ్యంగా పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం సమీప భవిష్యత్తులో కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆసియా కప్ బంగ్లాదేశ్ సిరీస్ ముగిసిన వెంటనే సెప్టెంబర్‌లో జరగాల్సి ఉంది. టోర్నమెంట్ వేదికను ఇంకా ఖరారు చేయనప్పటికీ, తటస్థ వేదికలో నిర్వహించాలని భావిస్తున్నారు. అయితే, భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్‌లు జరగనిదే ఆసియా కప్‌కు అంత ప్రాధాన్యత ఉండదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగే అవకాశం లేనందున టోర్నమెంట్ వాయిదా పడే అవకాశాలున్నాయని సంబంధిత వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023 ఆసియా కప్‌ను పాకిస్తాన్, శ్రీలంక హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించగా, భారత్ తన మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడి ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో ఈసారి కూడా అలాంటి పరిస్థితులు పునరావృతమయ్యే అవకాశం లేకపోలేదని, లేదా టోర్నమెంట్ పూర్తిగా వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# నాకూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి

న్యూఢిల్లీ,: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సైతం తనకు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ యూటీ ఖాదర్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చిన విషయంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. "అవును.. నాకు కూడా బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చాం. బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాం" అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విలేకరులతో అన్నారు. తనకు వస్తున్న బెదిరింపులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల మంగళూరులో జరిగిన బజరంగ్ దల్ కార్యకర్త సుహాస్ శెట్టి హత్య ఘటనపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. ఈ హత్య కేసులో ప్రమేయమున్న నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి, అరెస్టు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంగళూరులో సుహాస్ శెట్టిని నడిరోడ్డుపై కొందరు దుండగులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన నేపథ్యంలో మంగళూరులో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నగర పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధాజ్ఞలు విధించి, ప్రజలు గుంపులుగా గుమిగూడటాన్ని, ఊరేగింపులు, నినాదాలు చేయడాన్ని నిషేధించారు. సుహాస్‌ను పథకం ప్రకారమే హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలినప్పటికీ, హత్యకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## తెలంగాణలోని మదర్సాలపై రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో అనుమతులు లేకుండా అనేక మదర్సాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, వాటిపై ప్రభుత్వ నియంత్రణ కొరవడిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో కొత్తగా వెలుస్తున్న మదర్సాలలో ఎన్నింటికి అధికారిక అనుమతులు ఉన్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

జిన్నారం మదర్సాపై తీవ్ర అనుమానాలు

ముఖ్యంగా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంగారెడ్డి జిల్లా జిన్నారం మదర్సా కార్యకలాపాలపై తమకు అనుమానాలు ఉన్నాయని రఘునందన్ రావు అన్నారు. జిన్నారం మదర్సాలో మొత్తం 70 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 65 మంది బీహార్‌లోని కిషన్ గంజ్ జిల్లాకు చెందిన వారని, వారికి బోధించే ఉపాధ్యాయులు కూడా అదే ప్రాంతం వారని ఆయన పేర్కొన్నారు. కిషన్ గంజ్ బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉందని, అక్కడి నుంచి బంగ్లాదేశీయులు వలస వచ్చి జిన్నారంలో శిక్షణ పొందుతున్నారేమోనన్న అనుమానం కలుగుతోందని అన్నారు. కిషన్ గంజ్‌లో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారు స్థానిక హిందువుల భూములను బలవంతంగా లాక్కుంటూ 'ల్యాండ్ జిహాద్'కు పాల్పడుతున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. జిన్నారంలో కోదండరామస్వామి ఆలయ భూముల్లో మదర్సా ఎలా ఏర్పాటైందో అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై తాను సాధారణ పౌరుడిగా చేసిన ప్రాథమిక విచారణలోనే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయని, పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.

విదేశీయుల గుర్తింపు, ప్రభుత్వ జోక్యం అవసరం

మదర్సాల విషయంలో అధికారుల నుంచి స్పష్టమైన సమాచారం లభించడం లేదని, అందుకే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి, ఆ తర్వాత గవర్నర్, కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళతామని రఘునందన్ రావు స్పష్టం చేశారు. తన నియోజకవర్గంలోని ఇస్నాపూర్‌లోనే 247 మంది నేపాలీలకు ఆధార్ కార్డులు జారీ చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులను గుర్తించి వారిని వెనక్కి పంపే చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు కూడా తమ పరిసరాల్లోని మదర్సాల కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న చట్టవ్యతిరేక కార్యక్రమాలపై నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


# సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ,:** నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈరోజు నోటీసులు జారీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, దీనిపై వివరణ ఇవ్వాలని వారిని ఆదేశించింది. గతంలో సరైన పత్రాలు లేవన్న కారణంతో నోటీసుల జారీకి నిరాకరించిన కోర్టు, తాజాగా ఈడీ అభ్యర్థన మేరకు చర్యలు చేపట్టింది. చార్జిషీట్‌పై విచారణకు ముందు నిందితుల వాదనలు వినాల్సి ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేశారు.

## హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, :** హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోంది. ఈ నెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పీఎస్‌ను ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని చెరువులు, పార్కులు కబ్జా కాకుండా వాటిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చింది. హైడ్రా వచ్చి రాగానే.. పలు ప్రాంతాల్లో పార్కులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కట్టిన అక్రమ కట్టడాలపై విరుచుకుపడింది. పలు చోట్ల అక్రమకట్టడాలను హైడ్రా కుప్పకూల్చింది. పీఎస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు భారీగా వచ్చే అవకాశం ఉంది. గతంలో వేరే పోలీస్ స్టేషన్లలో నమోదైన కబ్జా కేసులు కూడా హైడ్రా పోలీస్ స్టేషన్‌కు బదిలీ కానున్నాయి. చెరువులు, కుంటలు, భూముల కబ్జా కేసులు ఇక నుండి హైడ్రా పోలీస్ స్టేషన్‌లోనే నమోదు కానున్నాయి.

## అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా తయారవుతుంది... గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసింది : పవన్ కల్యాణ్



**అమరావతి,:** ఏపీ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ రాజధాని రైతులపై ప్రశంసలు కురిపించారు. ఒక్క పిలుపుతో రాజధాని కోసం వేలాది ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేసిన పోరాటానికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. అమరావతి రైతులు కేవలం భూములు మాత్రమే ఇవ్వలేదని... రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారని అన్నారు. ధర్మ యుద్ధంలో అమరావతి రైతులు గెలుపొందారని చెప్పారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు తాము బాధ్యులుగా ఉంటామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. రాజధానిని అద్భుతంగా నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటామని చెప్పారు. ఎన్డీయే కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దివిసీమ తుపానులా అమరావతిని గత ప్రభుత్వం తుడిచిపెట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు నలిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతుల త్యాగాలను మర్చిపోలేమని చెప్పారు. పహల్గామ్ దుర్ఘటనలో 27 మంది మరణించారని... ఈ సమయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీ అమరావతి కోసం ఇక్కడకు రావడం... అమరావతిపై ఆయనకున్న ఇష్టానికి నిదర్శనమని పవన్ అన్నారు. ఎంతో విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. ఎంతో దూరదృష్టితో హైదరాబాద్ లో హైటెక్ సిటీని నిర్మించిన చంద్రబాబు... ఇప్పుడు అమరావతికి శ్రీకారం చుట్టారని చెప్పారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

# అమరావతి పనుల్ని పునఃప్రారంభించిన మోడీ


మొదటి పేజి తరువాయి



ఇది కాకతాళీయం మాత్రమే కాదు స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఆరంభం అన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదు, ఒక శక్తి అని, ఆంధ్రప్రదేశ్ ను అధునాతన ప్రదేశ్ గా మార్చే శక్తి అన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ యువకుడి కలల సాకారం చేసే నగరం అవుతుందన్నారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఇండస్ట్రీ వంటివి ఇందులో ఉన్నాయన్నారు. ఈ రంగాల్లో అమరావతి నాయకత్వం వహిస్తుందన్నారు. వీటిని పూర్తి చేయడంలో కేంద్రం రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తుందన్నారు. తాను గుజరాత్ కు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు చంద్రబాబు హైదరాబాద్ లో ఐటీ రంగం కోసం తీసుకున్న చర్యల్ని అధ్యయనం చేసే వాడినని మోడీ తెలిపారు. వాటిని తాను ఇప్పుడు ఇక్కడ అమల్లో పెడుతున్నట్లు తెలిపారు. నా అనుభవంతో చెబుతున్నా.. భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానం అయినా, పెద్ద ప్రాజెక్టుల్ని నాణ్యంగా చేయాలంటే చంద్రబాబుతోనే అవుతుందని మోడీ ప్రశంసించారు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి తాను శంఖుస్థాపన చేశానని, గత పదేళ్లుగా అన్ని విధాలా సహకారం అందించామని, ఇప్పుడు చంద్రబాబు న్యాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అసెంబ్లీ, హైకోర్టు వంటి నిర్మాణాలకు కూడా కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ఎన్టీఆర్ వికసిత ఆంధ్రప్రదేశ్ కల కన్నారని, తాము ఇప్పుడు దాన్ని సాకారం చేయాల్సి ఉందన్నారు. ఇది మనం చేయాలి, మనమే చేయాలి బ్రదర్ పవన్ కళ్యాణ్ అన్నారు. గత పదేళ్లుగా సోషల్, డిజిటల్ మౌలిక సౌకర్యాలపై దేశం దృష్టిసారించిందని, ఇప్పుడు రోడ్డు, రైలు ప్రాజెక్టులకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఏపీలో కనెక్టివిటీ విషయంలో కొత్త అధ్యాయం లిఖిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలతో కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. దీని వల్ల యువత, రైతులు, పర్యాటకులు అందరికీ ఉపయోగం ఉంటుందన్నారు. రేణిగుంట-నాయుడుపేట హైవేతో తిరుమల దర్శనం కూడా వేగంగా చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందిన దేశాలన్నీ రైల్వేపై ఎక్కువగా ఫోకస్ చేశాయన్నారు. ఏపీలోని రైల్వేల అభివృద్ధిపై కేంద్రం దృష్టిపెట్టిందన్నారు. 2009-14 వరకూ ఉమ్మడి ఏపీకి 900 కోట్లు కూడా బడ్జెట్ లేదని, ఇప్పుడు ఏపీకి 9 వేల కోట్లు బడ్జెట్ కేటాయించామన్నారు. గతంలో కంటే ఇది 10 రెట్లు ఎక్కువన్నారు. ఏపీలో 100 శాతం రైల్వేల విద్యుదీకరణ పూర్తయిందన్నారు. 8 కొత్త వందేభారత్ రైళ్లు ఇక్కడ పరుగులు తీస్తున్నాయన్నారు. 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సౌకర్యాల కోసం చేస్తున్న కృషి వల్ల ఎన్నో రంగాలు లబ్ది పొందుతున్నాయన్నారు. సివిల్, రవాణా సహా పలు రంగాలపై దీని ప్రభావం ఉంటుందన్నారు. దీని వల్ల ఏపీలో వేలాది మంది యువతకు ప్రయోజనం కలుగుతుందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం పేదలు, మహిళలు, రైతులు, యువకుల వల్లే అవుతుందని తాను ఎర్రకోట నుంచే చెప్పానన్నారు. ఎన్డీయే విధానాల్లో కూడా ఈ నాలుగు స్తంభాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రైతులపై భారం పడకుండా ఎరువుల కోసం కేంద్రం 12 లక్షల కోట్లు ఖర్చుచేసినట్లు మోడీ తెలిపారు. ఎరువులతో పాటు సరికొత్త విత్తనాలు కూడా అందించామన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధితో 17500 కోట్ల మేర ఏపీ రైతులకు మేలు చేశామన్నారు. దేశవ్యాప్తంగా నదుల అనుసంధాన కార్యక్రమం జరుగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు కూడా వేగం అందుకుందన్నారు. పోలవరం ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. శ్రీహరికోట నుంచి అంతరిక్ష ప్రయోగాలతో ఆంధ్రప్రదేశ్ దేశానికే కీలకంగా మారిందన్నారు. శ్రీహరికోట నుంచి చేపట్టే ప్రతీ ప్రయోగం కోట్లాది భారతీయుల్ని గర్వపడేలా చేస్తుందన్నారు. డీఆర్డీవో కొత్త మిసైల్ పరీక్షా కేంద్రం నవదుర్గను నాగాయలంకలో తాను ఇవాళ ప్రారంభించినట్లు గుర్తుచేశారు. దేశ రక్షణ రంగాన్ని ఇది బలోపేతం చేస్తుందన్నారు. భారత దేశ బలం ఆయుధాలు మాత్రమే కాదని, ఐక్యత కూడా అన్నారు. మనలో ఐక్యత పెంచేందుకు దేశవ్యాప్తంగా ఏక్తా మాల్స్ ను నిర్మించబోతున్నట్లు తెలిపారు. విశాఖలోనూ ఓ ఏక్తా మాల్ ను ఏర్పాటుకు శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. భారత వైవిధ్యాన్ని అనుసంధానిస్తూ, ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ భావనను పెంపొందిస్తునట్లు వెల్లడించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి చంద్రబాబు ఇప్పుడే చెప్పారని, ఈ కార్యక్రమం ఏపీలో ఏర్పాటు చేస్తున్నారని, దీనికి తాను కూడా హాజరవుతానని మోడీ హామీ ఇచ్చారు. పదేళ్లుగా ఈ కార్యక్రమం చేస్తున్నట్లు మోడీ తెలిపారు. మరోసారి ప్రపంచమంతా ఈసారి ఏపీవైపు చూస్తుందన్నారు. యోగాలో వరల్డ్ రికార్డ్ సృష్టించేందుకు ఈ సందర్భంగా ప్రయత్నించాలని కోరుతున్నా. చంద్రబాబు నేతృత్వంలో ఇది సాధ్యమవుతుందని నమ్ముతున్నట్లు తెలిపారు.

# మూడేళ్ల తర్వాత అమరావతి సిటీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ మళ్లీ రావాలి

మొదటి పేజి తరువాయి



అమరావతి కేవలం ఒక నగరం కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణం కోసం నాడు 29 వేల మంది రైతులు తమ భవిష్యత్తును త్యాగం చేసి 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. చారిత్రకంగా అమరలింగేశ్వర స్వామి, కృష్ణానది, బౌద్ధారామాలకు నిలయమైన అమరావతి అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు చెప్పలేని కష్టనష్టాలు అనుభవించారని, వారి పోరాటం, త్యాగం మరువలేనిదని అన్నారు. అమరావతి ఉద్యమం లాంటి దాన్ని తన జీవితంలో చూడలేదని కొనియాడారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుతో అమరావతికి మళ్లీ ప్రాణం పోశారని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని చంద్రబాబు అభివర్ణించారు. ఐదు కోట్ల మంది ప్రజలు గర్వంగా 'ఇది మా రాజధాని' అని చెప్పుకునేలా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు కేంద్రంగా, ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలతో అనుసంధానమై ఉండేలా, గ్రీన్ ఎనర్జీతో కాలుష్య రహిత నగరంగా అమరావతిని అభివృద్ధి చేస్తామని వివరించారు. అమరావతిలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు చదువుకునేలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని స్థాపించి ఐటీ విప్లవానికి నాంది పలికామని, దానిని నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఏఐ (కృత్రిమ మేధ) రంగంలోనూ ఏపీ దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడేళ్ల తర్వాత అమరావతి నగరం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకున్నాక, మళ్లీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అమరావతి అభివృద్ధికి మోదీ అందిస్తున్న సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కేవలం అమరావతే కాకుండా, రాష్ట్రంలోని అన్ని 26 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇవాళ అమరావతికి వర్ష సూచన ఉందన్నారని, కానీ వర్షం రాకుండా దేవతలు మొత్తం ఆశీర్వదించారని చంద్రబాబు సంతోషంగా చెప్పారు. ప్రధాని మోదీ కూడా ఒక మాట అన్నారని, తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ సభ కూడా ప్రతికూల వాతావరణం కారణంగా రద్దవలేదని, ఇవాళ అమరావతి సభ కూడా సక్సెస్ అయి తీరుతుందని చెప్పారని చంద్రబాబు వివరించారు.

### ఇటీవల కలిసినప్పుడు మోదీ చాలా సీరియస్ గా కనిపించారు: చంద్రబాబు

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ రోజు శాశ్వతంగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ సభలో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పనులకు శంకుస్థాపన జరిగిందని, దురదృష్టవశాత్తు గత ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని మోదీ చేతుల మీదుగానే (పరోక్షంగా ఆయన ప్రభుత్వ హయాంలో) పనులు పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో తాను ప్రధాని మోదీని కలిసినప్పుడు ఆయన ఎంతో ఆహ్లాదంగా ఉండేవారని, కానీ ఇటీవల కలిసినప్పుడు మాత్రం చాలా గంభీరంగా కనిపించారని ముఖ్యమంత్రి తెలిపారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధ ఆయనలో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మోదీ జీ, మేమంతా మీ వెంటే ఉన్నాం. వందేమాతరం, భారత్ మాతాకీ జై" అంటూ తాము ప్రధాని వెంటే నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు ప్రకటించారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారని చంద్రబాబు ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేనాటికి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదో స్థానంలో ఉందని, ఇప్పుడు ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు పేదరిక నిర్మూలనకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. దేశాభివృద్ధే లక్ష్యంగా ఆయన శ్రమిస్తున్నారని అన్నారు. ఇటీవల కులగణన చేయాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఇది కేంద్రం తీసుకున్న గొప్ప నిర్ణయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి పునఃప్రారంభంతో రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత్ భారీ వ్యూహం.. పాక్‌కు కోలుకోలేని దెబ్బ!

మొదటి పేజి తరువాయి



రెండో చర్యగా అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఇటీవల పాకిస్థాన్‌కు మంజూరు చేసిన 7 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక సాయ ప్యాకేజీ వినియోగంపై భారత్ తన ఆందోళనలను వ్యక్తం చేయనున్నట్లు సమాచారం. ఈ నిధులను పాకిస్తాన్ ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాల కోసం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ సంబంధిత అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని లేవనెత్తాలని భారత్ యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. భారత్ ప్లాన్ చేసిన చర్యల కారణంగా పాకిస్తాన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ ద్వంద్వ వ్యూహం ద్వారా పాకిస్థాన్ కేంద్రంగా నడుస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు ఆర్థిక మార్గాలను మూసివేయాలని, తద్వారా సరిహద్దు ఉగ్రవాదాన్ని కట్టడి చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. పహల్గామ్ దాడి వంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు ఈ ఆర్థికపరమైన ఒత్తిడిని ఒక మార్గంగా భారత్ పరిగణిస్తున్నట్టు సమాచారం.

2022లో విముక్తి..

కాగా, 2022లో అంతర్జాతీయ వేదికపై పాకిస్తాన్‌కు కాస్త ఊరట లభించింది. ఉగ్రవాద సంస్థలకు నిధులు సరఫరా చేస్తోందన్న కారణంతో పాక్‌ను గ్రే లిస్టులో ఉంచిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఆ జాబితా నుంచి తొలగించింది. మనీలాండరింగ్ నిరోధక చర్యలను పాకిస్థాన్ పటిష్ఠంగా అమలు చేస్తోందని, సాంకేతిక లోపాలను పరిష్కరిస్తూ ఉగ్రసంస్థలకు నిధుల సరఫరా విషయంలోనూ పోరాటం చేసిందని ఎఫ్ఏటీఎఫ్ వెల్లడించింది. దీంతో పాక్‌ను గ్రే లిస్టు నుంచి తప్పించినట్లు తెలిపింది. గ్రే లిస్టులో ఉన్న దేశాలు అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల పొందడం చాలా కష్టం. ఈ దేశాలకు ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎప్), ప్రపంచ బ్యాంక్, ఏడీబీ, యూరోపియన్ యూనియన్ వంటి సంస్థలు ఆర్థిక సాయం చేసేందుకు వెనకాడుతాయి. ఉగ్రవాదానికి ఊతమిచ్చే అతి ప్రమాదకర దేశాలను ఎఫ్ఏటీఎఫ్ బ్లాక్ లిస్ట్ జాబితాలోకి చేరుస్తుంది. కాగా, ఇప్పటివరకు ఇరాన్, ఉత్తర కొరియా మాత్రమే బ్లాక్ లిస్ట్ జాబితాలో ఉన్నాయి. బ్లాక్ లిస్ట్ నుంచి తప్పించుకోవడానికి మూడుదేశాల మద్దతు అవసరం. అయితే, చైనా, టర్కీ, మలేషియా దేశాలు పాక్‌కు మద్దతు ఇవ్వడంతో బ్లాక్ లిస్ట్‌లోకి వెళ్లకుండా బయటపడింది. తొలిసారిగా 2018 జూన్‌లో ఎఫ్ఏటీఎఫ్ పాకిస్తాన్‌ను గ్రే లిస్ట్‌లో ఉంచింది. అనంతరం వీటి నుంచి బయటపడేందుకు పాకిస్తాన్‌కు రెండు సార్లు సమయమిచ్చింది. వీటిలో భాగంగా ఉగ్రవాదులకు అందుతున్న నిధుల మూలాలను కనిపెట్టే దిశగా పాక్ చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఐరాస ఉగ్రవాదులుగా గుర్తించిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. అలాగే పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు నిరూపించగలగాలి. ఐరాస గుర్తించిన ఉగ్రవాదులకు నిధులు అందకుండా ఆర్థికపరమైన ఆంక్షలు విధించాలి. ఎఫ్ఏటీఎఫ్ నిర్దేశించిన ఈ లక్ష్యాలను చేరుకోవడంలో పాక్ ఇప్పటివరకు విఫలమవుతూనే వచ్చింది. కానీ, జూన్ నెలలో ఎఫ్ఏటీఎఫ్ ప్లీనరీ సమావేశంలో పాక్‌కు అనుకూలంగా ప్రకటన విడుదల చేసింది.

ధరలతో పాక్ అతలాకుతలం..

మరోవైపు.. ఇప్పటికే తీవ్ర ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్‌కు ఇప్పుడు మరో తలనొప్పి వచ్చి పడింది. పాక్‌తో వాణిజ్య సంబంధాలు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ క్రమంలోనే అట్టారీ సరిహద్దును భారత్ మూసివేసింది. దీంతో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం నిలిచిపోయింది. దీంతో ఇప్పటికే తీవ్రంగా కుదేలైన పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై ఇది మరింత తీవ్ర ప్రభావం చూపనుంది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో పాక్‌లో ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకింది. భారీగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పాక్ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రస్తుతం పాక్‌లో ఆహార ధరలు భారీగా పెరిగాయి.

పాకిస్తాన్‌లో ప్రస్తుతం కొన్ని ఆహార పదార్థాల ధరలు

కిలో చికెన్: రూ. 798.89 పాకిస్తాన్ రూపాయలు,కిలో బియ్యం: రూ. 339.56 పాకిస్తాన్ రూపాయలు,డజను గుడ్లు: రూ. 332 పాకిస్తాన్ రూపాయలు,లీటర్ పాలు: రూ. 224 పాకిస్తాన్ రూపాయలు,అరకిలో బ్రెడ్: రూ. 161.28 పాకిస్తాన్ రూపాయలు,కిలో టమాట: రూ. 150 పాకిస్తాన్ రూపాయలు,కిలో బంగాళాదుంప: రూ. 105 పాకిస్తాన్ రూపాయలు.

## మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఆపే దమ్ము ఎవరికీ లేదు

**అమరావతి,:** ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. ఈ సందర్భంగా వెలగపూడిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రసంగించారు.

చంద్రబాబుపై కక్షతో...!

గత ప్రభుత్వం చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతోనే అమరావతిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని మంత్రి లోకేశ్ విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు కాలయాపన చేశారే తప్ప, రాజధానిలో ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆరోపించారు. అమరావతి కోసం 1,631 రోజుల పాటు అలుపెరగని పోరాటం చేసిన రైతుల త్యాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. ఉద్యమంలో పాల్గొన్న రైతులపై అక్రమ కేసులు బనాయించారని, మహిళలపై దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పోరాడిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. "ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్క కాదు, ఇది జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

ఇప్పుడు ఆపండి చూద్దాం...!

ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయని, ఇక రాజధాని నిర్మాణాన్ని ఎవరూ ఆపలేరని ('అన్ స్టాపబుల్' అని) లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆపే దమ్ము ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని, కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడతాయని అన్నారు.

ఇక ఉద్యోగాల జాతరే!

రాబోయే ఐదేళ్లలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని గుర్తుచేశారు. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ (విశాఖపట్నం), ఆర్సెల్లార్ మిట్టల్ (అనకాపల్లి), బీపీసీఎల్ (రామాయపట్నం), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (తిరుపతి), రెన్యూవబుల్ ఎనర్జీ (రాయలసీమ), రిలయన్స్ సీబీజీ (ప్రకాశం), ఫార్మా, ఐటీ (ఉత్తరాంధ్ర) వంటి ప్రాజెక్టుల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పేర్కొన్నారు.

## సమ్మె వేళ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్.. రూ.20కే మెట్రో కాంబి టికెట్

**హైదరాబాద్, :** హైదరాబాద్ నగర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు ఓ వినూత్నమైన పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. రూ.20 ధరకే 'మెట్రో కాంబి టికెట్' ను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా జనరల్ బస్ టికెట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ , సాధారణ నెలవారీ బస్ పాస్ ఉన్నవారు హైదరాబాద్ అంతటా మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించొచ్చు. ఇప్పటికే ఉన్న నెలవారీ పాస్ హోల్డర్లకు అప్‌గ్రేడ్ చేసిన ప్రయాణ ఎంపికను అందిస్తుంది. నామమాత్రపు అదనపు ఖర్చుతో వారు ఎక్కువ సౌకర్యాన్ని ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుంది. హైదరాబాద్‌లోని అన్ని మెట్రో డీలక్స్ సేవలలో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ మే 7 నుంచి సమ్మెకు సిద్ధమవుతున్న వేళ టీజీఎస్ఆర్టీసీ నుంచి ఈ ప్రకటన వచ్చింది. కాగా, ఆర్టీసీ పరిరక్షణ, ప్రభుత్వంలో విలీనం, కార్మికుల సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలు డిమాండ్లతో ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ మే 7 నుంచి సమ్మెకు సిద్ధమైన విషయం తెలిసిందే. మే 1న అన్ని డిపోల్లో మేడే జెండాను ఎగురవేసి, మే 5న కార్మిక కవాతు నిర్వహించి, 7నుంచి సమ్మెకు సన్నద్ధం కావాలని కార్మికులకు జేఏసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం భేషజాలు వీడి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న కోరారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని జేఏసీ వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి స్పష్టంచేశారు.

## తిమ్మాపురంలో
## కిశోరి వికాసం ప్రారంభం  బాలికల భవితవ్యానికి పునాది



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామంలో కిశోరి వికాసం కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు కార్యక్రమం తిమ్మాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ కమల కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సి డి పి ఓ కమల కుమారి మాట్లాడుతూ, బాలికలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు విద్య, పోషణ, వ్యక్తిత్వ వికాసం, స్వయం నిర్భరత లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందని పేర్కొన్నారు. కిశోరి బాలికలకు శుభ్రమైన జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై సమగ్రంగా అవగాహన కల్పించేందుకు దృష్టి సారించాలని సూచించారు.అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా బాలికలు తమ శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన అంశాలను తెలుసుకుంటారు. తల్లిదండ్రులు, సంఘసభ్యులు దీన్ని ప్రోత్సహించాలిఅని సూచించారు.కార్యక్రమంలో బాలికలతో , పోషణ ఆహారం గురించి అవగాహన కల్పించారు కిశోర బాలికలు పాల్గొని ఉత్సాహాన్ని కనపరిచారుఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి టీచర్లు సుహాసిని, రామలక్ష్మి కుమారి, రాణి, ఏఎన్ఎం స్వర్ణలత, మహిళా పోలీస్ అనంత లక్ష్మి, కిశోర బాలికలు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,



## మహానగరంగా "అమరావతి" నిర్మాణం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావురంగన్నగూడెం నుంచి అమరావతి పునఃప్రారంభ సభకు భారీగా తరలివెళ్ళిన రైతులు, మహిళలు అమరావతి రూపంలో ఒక మహానగరాన్ని నిర్మించుకునే అవకాశం ఆంధ్రప్రదేశ్ కు దక్కడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ఈరోజు అమరావతిలో జరుగుతున్న అమరావతి ప్రజా రాజధాని పునఃప్రారంభ సభకు రంగన్నగూడెం నుంచి ఈరోజు ఉదయం 4 బస్సులలో 200 మంది రైతులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ పథకం సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం కూడలిలో గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు తదితరులు ఎన్.డి.ఎ. కూటమి తెలుగుదేశం, బి.జె.పి., జనసేన జెండాలను ఊపి బస్సులను సాగనంపారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేయటం వల్ల 2 లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యా సంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవటంతో లక్షలాదిమంది యువకులు ఉద్యోగాలు కోల్పోయారని, అమరావతి రైతులు 1632 రోజులు అలుపెరుగని పోరాటం చేసి అమరావతిని చెక్కు చెదరకుండా నిలిపారని, ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 10 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన దక్షత వలన ప్రధానమంత్రి నరేంద్రమోడిగారి ఆధ్వర్యంలో%ట% ప్రపంచబ్యాంకు, ఎ.డి.బి. లనుంచి అమరావతికి 15వేల కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయటం, జర్మనీకి చెందిన కె.ఎఫ్. డబ్ల్యు. నుంచి 5 వేల కోట్లు, హడ్కో నుంచి రు.15,400 కోట్లు రుణాలు రావటం హర్షణీయమన్నారు. ఈరోజు జరిగే పునఃప్రారంభసభలో 49,000 కోట్ల పనులు ప్రారంభించటం గొప్ప విషయమన్నారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో అమరావతి పనులు పరుగులు పెట్టటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా బుక్ కీపర్ పుట్టి కృష్ణకుమారి, ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మవరపు రమణ, పంచాయితీ కార్యదర్శి ఎస్.పద్మ, పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరధరామయ్య, గ్రామ బి.జె.పి. నాయకులు కసుకుర్తి వెంకట శాస్త్రులు, రైతు ప్రముఖులు మందపాటి రాంబాబు, పుసులూరి గాంధీ, దేవరకొండ వెంకటప్పయ్య, నత్తా ఆదామ్, కసుకుర్తి అర్జున్ రావు, ఆళ్ళ గురవయ్య, రైతులు, డ్వాక్రా మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల కడుపు కొట్టి
## కూటమి నాయుకులకు దోసి పెట్టటానికే కూటమి ప్రభుత్వం
### అమరావతి రాజధాని నిర్మాణం గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గత పదకొండు నెలల నుండి పేదలకు పథకాలు ద్వారా ఇచ్చే కోట్లాది రూపాయలు వారికీ ఇవ్వకుండా వారి కడుపు కొట్టి ఆ డబ్బుతో కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణం కు ఖర్చు చేస్తున్నాట్లు ఉందని గన్నవరం జడ్పీటీసీఅన్నవరపుఎలిజబెత్ రాణి అన్నారు గత వైస్సార్సీపీ ప్రభుత్వం అమ్మ వాడి,విద్య దీవెన,ఆసరా లాంటి అనేక పథకాలు ద్వారా ప్రతి నేల రాజకీయాలతో,కులంతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబాల అకౌంట్ లో జమ చేసే వారు ఇప్పుడు ఆ డబ్బును రాజధానికి ఖర్చుచేస్తున్నారు చేయక పోతే ఎందుకు పేదలకు ఇవ్వటం లేదో తెలపలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాను. మొదట్లో అసలు రాజధానికి కావలసింది సెక్రటరియేట్, అసంబ్లీ, హైకోర్టు, పరిపాలన కేంద్రంకు 2700 ఎకరాలు సరిపోతుందాన్నారు కాని రాజధాని కోసం రైతుల నుంచి దాదాపు 34 వేల ఎకరాలు తీసుకున్నారు అంతకు ముందే వాగులు , కొండలు , రోడ్లు అన్నీ కలిపి దాదాపు 58 వేల ఎకరాల విస్తీర్ణం ఉందితాత్కాలికం పేరుతో సెక్రటేరియట్ , హైకోర్టు, అసెంబ్లీ భవనాలను నిర్మించారు ఇప్పుడు అదనంగా మరో 44వేల ఎకరాలు తీసుకుంటామని ప్రకటించారు రాజధాని కోసం 31 వేల కోట్లు అప్పుచేశారు... ఇంకా69వేలకోట్లుఅవసరమంటున్నారుఇలాంటిఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారో చంద్రబాబు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పెద్ద పెద్ద ధనవంతులకు , కార్పొరేట్లను బాగుచేయడం కోసం ఇలాంటివి చేయడం కాదా అని ప్రశ్నిస్తున్నాను. దీనినే పేదల కడుపు కొట్టి పెద్దలకు ఇవ్వటం అంటున్నాను ఇప్పటి కైనా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమౌండ్ చేస్తున్నాను ఇప్పటివరకు మీ నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలు,రైతులు,విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, చాలా నష్టపోయారు.కూటమి ప్రభుత్వం పేదలను పట్టించుకోకుండా ధనవంతులకు ఊడిగం చేస్తున్నా చర్యలను గమనించి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రుల కలల రాజధానిచంద్రబాబు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :నాయుడుమానస పుత్రిక అమరావతి ప్రజా రాజధాని ని గతంలో ఒక విధ్వాంసకర శక్తుల కబంద హస్తల నుండి విడిపించి మోడుబారిన ఆ మహా వృక్షం కు జవసత్వాలు నింపి మహా కూటమి స్పూర్తి తో నేడు మరల పునరుజ్జీవం నింపటానికి మన రాజధాని పనుల "పున : ప్రారంభం " కు విచేస్తున్న ప్రధాని మోడీ గారి మీటింగ్ కు వెళ్తున్న మన గన్నవరం నియోజకవర్గం ప్రజానీకానికి మజ్జిగ, మంచినీరు బాటిల్స్, అల్పాహారం ను" డైనమిక్ ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్.మా అభిమాన నాయకులుయార్లగడ్డ వెంకట్రావు వెంకట్ అన్న పిలుపు మేరకు గొల్లపూడి - గన్నవరం ( బైపాస్ ) నందు వెదురపావులూరు ( ముస్తాబాద్ ) వద్ద ఏర్పాట్లు చేసి అందిచటం జరుగుతుంది.. ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ సర్పంచ్ శ్రీ వేము రాధాకృష్ణ, మహిళ టీడీపీ మహిళా నాయకురాలు, యార్లగడ్డ మహిళా సైన్యం సారధి సుకన్య , తెలుగు యువత నాయకులు వేము విజయ్ కుమార్ ( చంటి ),పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఉపాధిహామి సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## శిద్ధా సురేష్ బాబు పుట్టినరోజు పేదలకు అన్నదానం




ఒంగోలు, శుభోదయం న్యూస్: ఒంగోలు 2-5-25. యువ పారిశ్రామికవేత్త శిద్ధా సురేష్ బాబు జన్మదినోత్సవం ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముప్పూరి చలమయ్య వారి మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మంచి మనసు దాతృత్వం కలిగిన శిద్ధా సురేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆర్థిక సాయం అందించడం వృద్ధులకు పండ్లు కాయలు పంపిణీ చేయడం శివం శరణాలయంలో వృద్ధులకు మూడు పూటలా పౌష్టిక ఆహారంతో భోజనం ఏర్పాటు చేయడం- శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలో అనాథలకు యాచకులకు 300 మందికి పైగా అన్నదానం చేయడం మానవత్వంతో కూడిన మంచి సేవా కార్యక్రమం అని తెలిపారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు మానవత్వం ఉన్న మంచి మనిషి శిద్ధా సురేష్ బాబుకి శి వం ఫౌండేషన్ తరపున జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సేవ కార్యక్రమంలో యడ్లపల్లి సురేష్, గుడిపూడి అనిల్, మలినేని అశోక్, చింతం తిరుమల, తదితరులు పాల్గొన్నారు



## "మంత్రి సత్య కుమార్ యాదవ్" సహకారంతో ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు నూతన జిమ్‌లు.





ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ధర్మవరం పట్టణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ నిధుల ద్వారా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఐదు జిమ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ జిమ్‌లు ప్రజల శారీరక ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు తోడ్పడేలా ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు కానున్నాయి. ఈ జిమ్‌లను జనసాంద్రత కలిగిన వంటి శివనగర్, ఎం.జీ కాలనీ, దుర్గా నగర్, రామ్ నగర్, పోలీస్ క్వాటర్స్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజున మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి ఆయా ప్రాంతాల్లో స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి సుజనాభిప్రాయాలు సేకరించి, తగిన సౌకర్యాలు ఉన్న ప్రదేశాల ఎంపిక జరగనుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉచితంగా ఆరోగ్యభద్రతకు అవసరమైన వాయవ్య సాధనాల సదుపాయం మరియు యువతతో పాటు అన్ని వయసులవారూ ఈ జిమ్ముల ద్వారా లాభం పొందగలుగుతారు అని పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, కుంచుపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి తరలిన తెలుగు తమ్ముళ్లు




రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రాజధాని అమరావతి పునః పునః నిర్మాణ పనుల సందర్భంగా అమరావతిలో శుక్రవారం దేశ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న బహిరంగ సభలో పాల్గొనడానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో రెంటచింతల నుంచి పది బస్సుల్లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఉదయం తరలి వెళ్లారు. బస్సులకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అధునాతన ఆంధ్రప్రదేశ్ కు చోదక శక్తిగా అమరావతి నగర నిర్మాణం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న దృష్ట్యా ఇందుకు అందరూ తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళుతున్న వారు తగిన జాగ్రత్తలు తీసుకుని తిరిగి క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీదేవి, తెదేపా నేతలు బోడపాటి రామకృష్ణ, ఎర్ర నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి : సిపిఐ డిమాండ్
### టంగుటూరు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ

టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి టంగుటూరు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1228 లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీన పరుచుకుని సెల్ టవర్ల కంపెనీలకు బాడుగకు ఇవ్వడం దారుణమని టంగుటూరు మండల సిపిఐ కార్యదర్శి టీ ప్రభాకర రావు అన్నారు. అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టంగుటూరు తాసిల్దార్ కు శుక్రవారం వినతిపత్రం సమర్పించినట్లు ఆయనఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంఘటన నేపథ్యం గురించి ఆయన మాట్లాడుతూ టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 1228లో ఇది ప్రభుత్వ భూమి అని ప్రకటిస్తూ గత టంగుటూరు తాసిల్దార్ చిరంజీవి ఈ భూమి వద్ద ప్రభుత్వ ప్రకటన బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా టంగుటూరుకు చెందిన పత్తిపాటి రాంబాబు తండ్రి సుబ్బారావు (ఎర్రబ్బాయి) పత్తిపాటి మధుబాబు తదితరులు ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రకటన బోర్డును తొలగించారన్నారు. ఈ 1228 సర్వే నెంబరు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ఆక్రమించారని తెలిపారు. ఈ భూమిలో రిలయన్స్ ఇతర సెల్ఫోన్ కంపెనీలకు సంబంధించిన టవర్లను నిర్మించి వాటి ద్వారా నెల బాడుగలు వసూలు చేస్తున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నించినందుకు తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ అధికారులు విచారణ జరిపి అట్టివారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభాకరరావు డిమాండ్ చేయడం జరిగింది.

## ఘనంగా ఆది శంకర జయంతి వేడుకలు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):ఎర్రగొండపాలెం బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో జగద్గురువు ఆది శంకరుల స్వామి వారి జయంతి వేడుకలు స్థానిక శివాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.. ముందుగా అర్చకులు రెంటచింతల శ్రీ రామ చంద్రమూర్తి,పసుమాముల మృత్యుంజయ శాస్త్రి,దేవులపల్లి మంజునాథ్ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యా :వాచనం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.ఆదిశంకరుల స్వామి పటంతో ఆలయ ప్రదక్షిణ చేశారు..ఆదిశంకరుల స్వామి వారి జీవితం నేటి తరానికి ఆదర్శమని,సనాతన ధర్మ పరిరక్షణ కొరకు కృషి చేశారని, భారత దేశం మొత్తం పాదయాత్ర చేసి లోక కల్యాణం కోసం త్రికరణ శుద్ధిగా తన జీవితాన్ని అంకితం చేశారని బ్రాహ్మణ పెద్దలు అన్నారు.కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తాళ్లపల్లి ప్రసాద్ రావు,శ్రీనివాస రావు,బ్రాహ్మణ సంఘం నాయకులు చక్కిలం నాగరాజు, తాళ్లపల్లి కల్యాణ చక్రవర్తి నానా.నాగేశ్వరరావు, గోపాలుని చిన్న చెన్న కేశవరావు,ప్రసాద్,హనుమంతరావు, గోపాలుని పాలుట్ల శ్రీనివాసులు కేశవ తదితరులు పాల్గొన్నారు.



## జినేక్స్ సీడ్స్ వరి పంట క్షేత్ర ప్రదర్శన




వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : నారుమడి సిద్ధం చేసుకునే ముందు మెలిమి రకాలతో నారు మడిని చేసుకున్నట్లయితే మంచి దిగుబడులతో పాటు అధిక లాభాలు ఆర్జించవచ్చని జినేక్స్ సీడ్ కంపెనీ రీజినల్ మేనేజర్ కోటి రెడ్డి అన్నారు. ఈ మేరకు వర్గల్ మండల కేంద్రంలో శుక్రవారం జినేక్స్ సీడ్స్ ఇండియా వారి సౌజన్యంతో జీపీ హెచ్ 699 వరి రకానికి సంబంధించి అవగాహన కల్పించారు. జీపీ హెచ్ 699 వరిని వర్గల్ గ్రామానికి చెందిన నాగిరెడ్డి పల్లి నాగులు అతని సొంత వ్యవసాయ భూమిలో ఒక ఎకరం భూమిలో సాగు చేశారు. దీంతో అధిక దిగుబడి రావడంతో జినేక్స్ సీడ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాలలోని దాదాపు 100 మంది రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రైతు నాగులును జినెక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ జినేక్స్ సీడ్స్ ద్వారా జిపిహెచ్ 699 దొడ్డు రకం వరి సాగు చేయడంతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పంటల్లో వచ్చే పురుగులు, దోమల మచ్చలు, తెగుల గురించి రైతులు నష్టపోకుండా సలహాలు సూచనలను తెలియజేశారు. జీపీ హెచ్ 699 వరి రకం ఎగరానికి దాదాపు 35 నుంచి 40 క్వింటాళ్లు వస్తుందని రైతులకు తెలిపారు. జినేక్స్ సీడ్స్ మొక్కజొన్న, పత్తి, వివిధ రకాల విత్తనాలు లభిస్తాయని రైతులకు జినేక్స్ సీడ్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ కోటిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఈరమైన నర్సింలు, పసుల యాదగిరి, పసుల భిక్షపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-02: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.సి.పి కరుణాకర్ తో. కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రీప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియా లో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.**

## అమరావతి పరుగు ప్రారంభించింది
## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్)విధ్వంసకారుడు జగన్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో ఐదు సంవత్సరాల పాటు అజ్ఞాతవాసం గడిపిన ఆంధ్రుల కలల రాజధాని, ప్రజా రాజధాని నేడు మళ్ళీ ప్రధాని చేతుల మీదుగా పునః ప్రాణప్రతిష్ఠ చేసుకున్న అమరావతి పరుగు ప్రారంభించిందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హర్షం వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా ఈరోజు ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఇది అన్ని ప్రాంతాలకు, వర్గాలకు, మతాలకు, కులాలకు సంబంధించిన ప్రజా రాజధానిగా ఘనత సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.అమరావతి అజరామరం అని, ప్రజల త్యాగాలకు ప్రతిరూపం అని, అటువంటి ప్రజా రాజధానిని ఎవరో వచ్చి ఆపడానికి, పీకడానికి అమరావతి అనేది ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదని, జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని అని కొనియాడారు.నా అనుభవంతో చెప్తున్నా, ఈ దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్ట్ లు చేయలన్నా, వేగంగా చేయలన్నా, క్వాలిటీతో చేయలన్నా చంద్రబాబుని మించి వారు లేరని, అమరావతి నిర్మాణం కూడా అద్భుతంగా, శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకుంటుందని నరేంద్ర మోడీ గారు కొనియాడారు.చంద్రబాబునాయుడు అపార అనుభవంతో అమరావతిని దేశానికే తలమానికంగా, అద్భుతమైన మహానగరంగా తీర్చిదిద్దుతారన్న నమ్మకం ఉందని డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్, బిసి విభాగం నాయకులు భాస్కర్, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సేవా సంఘం
## ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం



శ్రీకాళహస్తి పట్టణంలోని (శుభోదయం న్యూస్) : కృష్ణ మందిరంలోపదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కుల సంపాదించిన యాదవ విద్యార్థులు 450 మార్కులు సంపాదించిన ప్రభుత్వ విద్యార్థులకు అదేవిధంగా ప్రవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులకు 500 మార్కులు విద్యార్థులకు ఇంటర్ లో పాస్ అయిన విద్యార్థులకు సుమారు 80 మంది విద్యార్థులకు నగదు బహుమతి, సర్టిఫికెట్స్, ఫైల్స్ ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగాకెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ ఇవ్వబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షుడు చెంచు రత్నం యాదవ్, బుస్స.లక్ష్మయ్య ,వెంకటరత్నం వెంకటగిరి మునిరాజా,శ్రీకాళహస్తి నుండి డాక్టర్లు చంద్రశేఖర్, చైతన్య యాదవ్ లు అక్కుపల్లి లక్ష్మీప్రసాద్, అక్కుపల్లి మధుసూదన్ యాదవ్, తదురులు పాల్గొన్నారు.

## ఇది కేవలం రాజధాని పునర్నిర్మాణం
## మాత్రమే కాదు ఆంధ్రుల కలల పునరావిష్కరణ
## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



( శుభోదయంన్యూస్) మే 2 బాపట్ల పట్టణం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గం నుండి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. అనంతరం పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన భోజనాలని బస్సులలోకి తానే స్వయంగా అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ 2024లో కూటమి ప్రభుత్వం రాకతో చీకట్లు పోయి వెలుగులు వచ్చాయి నమ్మి ఇచ్చిన భూమి సద్వినియోగం అవుతోంది రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుతోంది. ఇప్పటివరకు రాజధాని లేని మనకు ప్రపంచ స్థాయి నగరం సిద్ధం అవుతోంది. ఇక మీద ఆంధ్రులు గర్వంగా, సగర్వంగా గుండెల మీద చేయి వేసుకుని మా రాజధాని అమరావతి అని చెప్పుకునే రోజు వచ్చిందని అన్నారునవయుగ ఆంధ్రప్రదేశ్‌కు నవ శకానికి నాంది పలుకుతూ అమరావతి మరోసారి వెలుగులోకి వస్తోందని అన్నారు.కూటమి పాలనలో ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీకగా అభివృద్ధి కాంక్షలకు మార్గదర్శకంగా అమరావతి మళ్లీ శక్తిని సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ గిరి సంకల్పం తో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో అమరావతి గ్లోబల్ సిటీగా అవతరించి దేశానికే తలమానికంగా తళుక్కుమంటూ ముందుకు సాగుతోంది అనడం లో ఎటువంటి సందేహం లేదు అని అన్నారుఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ అభివృద్ధి శంఖనాదానికి మేమూ తోడుగా నిలుస్తామని అన్నారు.ఐదు కోట్ల ఆంధ్రుల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ కి హార్దిక స్వాగతం తెలియచేస్తున్నామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అన్నారు.

## కాళికాంబ దేవస్థానం నందు
### అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్): స్థానిక గాంధీ చౌక్ లో ఉన్న శ్రీ కాళికాంబ చంద్రశేఖర్ స్వామి దేవస్థానం ప్రాంగణంలో కాళీమాత సేవాసమాజ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మే 2వతేది శుక్రవారం ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ చేతులమీదుగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్త, కాళీమాత సేవా సమాజ అధ్యక్షులు ఆరవేటి వాసు, సభ్యులు విజయ్, రమేష్, తిమ్మయ్య, హరి, రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్, ఉప్పరీ సురేష్, మల్లిపెద్ది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి సాదర స్వాగతం పలికిన యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ప్రపంచ దేశాధినేతల మన్ననలు పొందిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు దేశ రాజధాని న్యూఢిల్లీ నుంచి రాష్ట్ర రాజధాని అమరావతికి వచ్చేందుకు సోమవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న దేశ ప్రధాని నరేంద్ర



మోడీకి ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సాదర స్వాగతం పలికారు. ప్రధానికి స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ సందర్భంగా యార్లగడ్డ కొద్దిసేపు ముచ్చటించి గన్నవరం నియోజకవర్గ సమస్యలను ఆయనకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని యార్లగడ్డకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాని ఇక్కడ నుంచి ప్రత్యేక హెూదాలో అమరావతి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరిగి ప్రయాణంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రధాని మోడీ వాయుసేన ప్రత్యేక విమానంలో న్యూ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి....
## వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుంతా రఘు




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): రాష్ట్రంలోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వైఎస్ఆర్సిపి నాయకుల, మాజీ వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంతా రఘు లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని కోరారు. శుక్రవారం జొన్నగిరి జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని ఆయన గుర్తు చేశారు. అందువల్ల ప్రస్తుత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే చాలా గ్రామాలలో అనవసరంగా వాల్మీకి సోదరులపై పెట్టిన పలు రౌడీషీటర్ల కేసులు, ఇతర కేసులు ఎత్తివేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## నేటి నుండే పంట అప్పులు రెన్యువల్ బ్రాంచ్ మేనేజర్ శ్రీలక్ష్మి..

తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలి లోనే ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు పంట అప్పు పొందిన రైతులు మే 3వ తేదీ నుండి పంట అప్పులు చెల్లించి కొత్త రుణాలు పొందాలని బ్రాంచ్ మేనేజర్ శ్రీలక్ష్మి తెలిపారు. శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ శ్రీలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ప్రభుత్వం మార్చడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందు మే 3వ తేదీ నుండి14 వ తేదీ వరకు తుగ్గలి గ్రామ రైతులకు పంట అప్పు రుణాలు రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే మామిల్లకుంట రైతుల పంట అప్పు రుణాలు మే 15వ తేదీ నుండి మే 19వ తేదీ వరకు, గిరిగేట్ల మే 20 నుండి 23 వరకు, అమీనాబాద్ మే 26 నుండి 28 వరకు, చెన్నంపల్లి మే 29 నుండి జూన్ 4వ తేదీ వరకు, రామలింగయ్య పల్లె జూన్ 5వ తేదీ నుండి 11 వరకు, కేపీ గుడిసెలు జూన్ 12 నుండి 13 వరకు, డి సి కొండ జూన్ 16 నుండి 17 వరకు, జి జి రాళ్ల జూన్ 18 నుండి 21 వరకు, శభాష్ పురం జూన్ 23 నుండి 27, వరకు పీసీ కొండ జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు రైతు పంట అప్పులు రుణాలు రెన్యువల్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. కావున సంబంధిత రైతులు తమ పంట అప్పు రెన్యువల్ చేసుకునేందుకు బ్యాంకుకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, రెండు పాస్ ఫోటోలు, పొలం 1బి , తదితర పత్రాలు రెన్యువల్ చేసే సమయానికి రెండు రోజులు ముందుగా బ్యాంకు నందు ఇవ్వాలని బ్రాంచ్ మేనేజర్ శ్రీలక్ష్మి రైతులకు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట....



మద్దికేర, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే మదనంతపురం గ్రామంలో శుక్రవారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తి సభ్యుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోనే వాల్మీకి సోదరులు ఐక్యతతో దాదాపు రూ 20 లక్షల వ్యయంతో నూతన ఆలయమును నిర్మించి ,ఆ ఆలయంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో వేద పండితులు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోనే ఆడపడుచులు కొత్తబట్టలు ఒడిబియ్యంతో వాల్మీకి మహర్షి ఆలయమునకు వచ్చి పూజలు చేశారు. అలాగే నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి గ్రామ పెద్దలు, నిర్వాహకులు ,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, వాల్మీకి అసోసియేషన్ నాయకులు హాజరై వాల్మీకి మహర్షికి పూజలు చేసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



## బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరం.



తుగ్గలి, మండల రిపోర్టర మాధవ్ (శుభోదయం న్యూస్ ): గ్రామీణ పట్టణ ప్రాంతాలలోనే యుక్త వయసు బాలికలు అప్రమత్తంగా ఉండాలని ,బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం, శిక్షార్హమని పగిడిరాయి వైద్య అధికారిని హారిత, పత్తికొండ సిడిపిఓ లలిత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం జరిగాయి. జొన్నగిరి ,గిరిగేట్ల గ్రామ సచివాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల్య వివాహాల నిరోధన చట్టం- 2006, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల జరిగే నష్టాలు ను వివరించారు. పీసీ పీఎన్డీటీ చట్టం-1994 గురించి అవగాహన కల్పించారు. నేటి సమాజంలో మూఢనమ్మకాలు, ఇతర కారణాలతో ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారని తత్ఫలితంగా వారు టీనేజీలోనే గర్భం ధరించి అనేక రకాలైన శారీరక, మానసిన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని ఆడ, మగ ఇద్దరూ సమానమేనన్నారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను వారసులుగా స్వీకరించినపుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంబికా, త్రివేణి, మహిళా పోలీస్ త్రివేణి, ఏఎన్ఎం నాగమణి, అంగన్వాడీ టీచర్లు చిట్టెమ్మ, అనుశీయమ్మ ,ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు హాజరయ్యారు.

## కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది.
## బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి.



గోదావరిఖని, టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం రామగుండం నియోజకవర్గ బిజేపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది అన్నారు. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని,ఇలాంటి వాటితో సమాజంలో చాలా సందేహాలు ఉంటాయి అన్నారు.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు.కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం అని, బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది అన్నారు. ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చామని, అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ,కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉందనీ,అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారు అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదని,2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎసఈసీసీ)-2011 ను నిర్వహించారన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని వారు ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు.జనగణన రాజ్యాంగం బద్దంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోమల మహేష్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండ బోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్ నాయకులు తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్, తడగొండ నరసయ్య,అందె రాజకుమార్ చారి,బుంగ మహేష్,శివరామకృష్ణ,ఇరుగురాల శివకుమార్, కాదాసి శంకర్, మామిడి వీరేశం,దండు పవన్, ప్రవీణ్, పద్మ, అపర్ణ, సుద్దాల సాయి చరణ్, మబ్బు శివ, అయితే పవన్, శివకుమార్, తోకల రాజు,కన్నూరి రజినీకర్,జాతర్ల చంద్రయ్య, గద్దల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లో పరిపాలన గాడి తప్పింది.
## అధికార పార్టీ నేతలే అధికారులను బెదిరించడం విడ్డూరం.
### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్.



గోదావరిఖని, టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : రామగుండం లో పరిపాలన గాడి తప్పిందని, అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మళ్ళీ జాఫర్ జమానా కానవస్తుందనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుండి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడా రక్షణ కరువైందని అన్నారు. ఇటివల అంతర్గం మండల తహసీల్దార్ మీద కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి పంపించడం జరిగిందని, ఒక ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన డిఎంహెచ్ఓ అధికారిని కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం సరైంది కాదన్నారు. గత 5 సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వైద్యులకు తాము అండగా నిలిచామని గుర్తు చేశారు. గతంలో పిల్లల వైద్యులు దాడి చేయించి ఇక్కడ నుండి వెళ్లగొట్టిన చరిత్ర ఉన్న రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే అయిన తర్వాత మెడికల్ హబ్ అంటూ డాక్టర్లకు అండగా ఉంటానని మాట్లాడటం దయ్యాలు వేదాల వల్లించడంలా ఉందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఎర్పాటు జరిగిన తర్వాత కలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదన్నారు. ఈ మెడికల్ కళాశాల ద్వారా వెల మంది పెదలు నిత్యం ఉచితంగా వైద్యం పోందుతున్నరని అన్నారు. ఇప్పటికైన రామగుండం ఎమ్మెల్యే పాలనపై దృష్టి సారించాలని, అధికారులను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, నడిపెల్లి మురళీధర్ రావు, ముద్దసాని సంధ్యారెడ్డి,నూతి తిరుపతి, పిల్లి రమేష్, జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్, గుర్రం పద్మ, రత్నాకర్, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్,దొమ్మేటి వాసు కర్రీ ఓదేలు,ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత తాగు నీరు సరఫరా చేస్తున్న కుప్పల వెంకటసుబ్బయ్య




సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో నేకనాపురం గ్రామంలో నీటి కొరత ఏర్పడింది. శుక్రవారం రేషన్ డీలర్ ఎద్దుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా మంచినీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీలర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో త్రాగునీరు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉచిత త్రాగునీటి సౌకర్యాలు రెండు రోజులు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పల్లె సుబ్బరాయుడు గంగిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెను గాలుల వర్షానికి నేల వాలిన అరటి, పలు గృహాలు విధ్వంసం



సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలో గురువారం రాత్రి వీచిన పెనుగాలుల వర్షానికి భాకరాపేట, బొగ్గిడి వారి పల్లె, పెద్దపల్ల అరటి, బొప్పాయి, తోటలు నేల వాలిపోయాయి క్షేత్రస్థాయిలో ఉద్యాన అధికారి అధికారి జయ భరత్ రెడ్డి శుక్రవారం దెబ్బతిన్న పంటలను పరిశీలించి అరటి 23 హెక్టార్లు, బొప్పాయి, 7,60 హెక్టార్లు పంటలు దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడవద్దని నష్టపరిహారం పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని అన్నారు గాలి వాన బీభత్సంలో పలు గ్రామాల్లో 40,నేల కొరిగిన విద్యుత్ స్తంభాలు దెబ్బ తినడంతో విద్యుత్ శాఖకు 15, లక్షలు నష్టం వాటిల్లినట్టు విద్యుత్ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు గాలివాన బీభత్సంలో మిట్టపల్లి, గ్రామంలో 4 రేకుల షెడ్లు గృహాలు దెబ్బతిన్నట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు గాలివాన బీభత్సంతో మిట్టపల్లి, భాకరాపేట పేరయ్య గారి పల్లి శివునిపల్లి నే క నా పురం పలు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం అంతరాయం కలగడంతోత్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయులు పోతులయ్య జన్మదినవేడుకలు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : మానవత్వంతో కుల మతాలకతీతంగా సమాజ సేవ చేసే వ్యక్తి, పాత్రికేయ వృత్తిలో వివాద రహితుడుగా పేరు పొందిన వ్యక్తి సీనియర్ పాత్రికేయులు కురుబ పోతలయ్య అని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. గురువారం పెనుకొండ పట్టణ పరిధిలోని ఇస్లాపురం గ్రామంలో సీనియర్ పాత్రికేయులు పోతులయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెనుకొండ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేసే పాత్రికేయుల సేవలు మరువలేనివని ముఖ్యంగా సీనియర్ పాత్రికేయులుగా పోతులయ్య పెనుకొండ మండలంలో ఎన్నో సమస్యలను



తన పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెల్లి వాటిని పరిష్కరించారు అని తెలిపారు. తన గ్రామం లో ఉన్న సమస్యలను అయితేనేమి, మండల పరిధిలో ఉన్న సమస్యలను తన దృష్టికి తెచ్చేవారిని వాటి విషయం పరిష్కారానికి పోరాటాలు సైతం చేయవలసి వచ్చింది అని అందుకు ఆయన తనకు ఎంతో సహకారం అందించారని, సమాజ సేవ లో ఆయన నాకు అందించిన సహకారం మరువలేనని తెలిపారు. పాత్రికేయుడు గానే కాక అనేక స్వచ్ఛంద సంస్థలలో పనిచేసి ప్రజాసేవ అంకితభావంతో చేశారని తెలిపారు. సీనియర్ టిడిపి నాయకులు క్రిష్ణమూర్తి మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి తో పాటు సమాజసేవలో ముందుండే వ్యక్తులు పోతులయ్య ఈయన మిత్రుడు క్రిస్టఫర్ అని తెలిపారు. బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజ హితం కోరే వ్యక్తి పోతలయ్య అని, కుల మతాలకతీతంగా పేదల సేవకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి అని తెలిపారు, జాబిలి చాంద్ భాషా మాట్లాడుతూ వివిధ పత్రికలలో పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని, మంచికి మారుపేరుగా నిలిచారని ఆయన సేవలకు గుర్తింపుగా అంబేద్కర్ సేవ పురస్కార్ అవార్డును అందుకున్నారని తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ నరసింహులు ఇతర నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తిగా ఎదుటివారిని గౌరవించడం ఆయన వ్యక్తిత్వం ఎంతో గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసివి అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, టిడిపి నాయకులు కృష్ణమూర్తి,జాబిలి చాంద్ బాషా, బిసివి గౌరవ సలహాదారు వైఐపి వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవ సలహాదారు హిందూపురం నాగర్జున,మేకలపల్లి గంగప్ప,డివియంసి సభ్యులు రామాంజీనప్ప,వైయస్ఆర్సీపీ పట్టణ కన్వినర్ నరసింహులు, బోయ బాబు, గణేష్ , సద్దాం,బిజెపి నాయకులు రామక్రిష్ణ,చర్చి కమీటి సెక్రెటరి జాన్ ప్రియనాథ్ ,చర్చి పాస్టర్ సుధాకర్, జనసేన నాయకులు నాగరాజు, శ్రీదేవి,సినియర్ పాత్రీకేయులు రామక్రిష్ట,ప్రకాష్ ,అదినారాయణ,నరేష్ , చంద్రమౌళి,నవీన్,గోవిందు,నారాయణరెడ్డి,మూర్తి,మహేష్, సోమందేపల్లి మండలం పాత్రికేయులు బాబ,జగదీష్, చరణ్, శ్రీనివాసులు, సాయి ప్రసాద్, మనోహర్, శేషాద్రి,అంద్రుస్,కొల్లప్ప, మారుతి,కాకతీయ క్రిష్టఫర్ పాత్రికేయమిత్రులు అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం వచ్చిన వారందరికీ డిన్నర్ ఏర్పాటు చేశారు. అనంతరం ముఖ్య అతిథులందరిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

## చలో అమరావతి ఉప్పరపాలెం వాసులు




(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి చలో అమరావతి భాగంగా బాపట్ల శాసనసభ్యులు ఆదేశాల ప్రకారం తరలి వెళ్లుచున్న డైతావారి వీధి ఉప్పరపాలెం సచివాలయములకు సంభందించిన ప్రజలు.

## ప్రధానమంత్రికి ఘన స్వాగతం బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



(శుభోదయం న్యూస్): నేడు అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి మంత్రులు శాసన సభ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికిన లిలోకసభ ప్యానల్ స్పీకర్ బాపట్ల లోకసభ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,

## చెరువు జమ్ములపాలెం గ్రామంలో తిరునాళ్ల మహోత్సవం



(శుభోదయం న్యూస్):బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామం శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి శ్రీ త్రి శక్తి దేవాలయంలో తిరునాళ్ళ మహోత్సవాలు శుక్రవారం నుండి ఆదివారం వరకు తిరునాళ్ళ జరుగును. ఈరోజు ఉదయం తోరణ పాకు అలంకరణ, విఘ్నేశ్వర పూజ, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి శాంతి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. రాత్రికి గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం ఉదయం అమ్మవార్లకు విశేష పూజ, అర్చనలు, పూల అలంకరణసాయంత్రం ఐదు




గంటలకు కొల్లా వారి ఇంటి నుండి పసుపు కుంకుమ బళ్ళు గ్రామంలో ఊరేగించి అమ్మవారికి సమర్పించుదురు. శనివారం సాయంత్రం కోదండరామ కోలాట సమాజం పిల్లలచే కోలాట ప్రదర్శన జరుగును. ఆదివారం ఉదయం అమ్మవారికి విశేష పూజలు, పూలతో అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పొంగళ్ల నైవేద్యం, సాయంత్రం విద్యుత్ ప్రభ ఊరేగింపు, కనకతప్పట్లతో మేల తాళాలతో విచిత్ర వేషధారణలతో విద్యుత్ వెలుగులతో గోవిందా గోవిందా అను నామస్మరణలతో సాగే అమ్మ ఇష్టమైన సిరులు కురిపించే విద్యుత్ ప్రభను మహిళలచే లాగించడం జరుగుతుందని శ్రీ త్రీశక్తి దేవాలయ ఆహ్వాన సంఘం తెలిపారు. గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరినారు.

## తీగలేరుతో అన్ని చెరువులు నింపాలి



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పుల్లలచెరువు. తీగలేరు కాలవను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, త్రాగునీరు కోసం కరువు కోరలు నుండి మండల ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు లో తాగు, సాగునీరు లేక పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. ప్రాజెక్టు నుంచి వస్తున్న టి5 ఛానల్ యర్రగొండపాలెం వరకు వచ్చి ఆగిపోయిన నేపథ్యంలో దానిని పుల్లలచెరువు మండలం చిన్న కండ్లేరు వరకు పొడిగించాలని అనేక ఆందోళనలు జరిగాయని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ లోకేష్ చొరవతో అధికారులు మండలంలో సర్వే జరపి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారని ఆయన అన్నారు. ఆ నివేదిక ప్రకారం పుల్లల చెరువు మండలంలో ఉన్న చిన్న కండ్లేరుకు పూర్తి చెయ్యాలని అన్నారు. గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఈ అంశాన్ని పట్టించుకున్న నాధుడు లేడని ఆయన విమర్శించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరీక్షన్ బాబు చిన్న కాండ్లేరుకు అవసరమైన నిధులను సేకరించి పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. రైతులు ఉద్యమించి సాధించుకోకపోతే పూర్తిగా ఎడారిగా మారి ప్రమాదం ఉందన్నారు. చిన్న కండ్లేరు సాధించేవరకు ఉద్యమాల ఆపమని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు కొర్లగుంట జానకి రఘు, జి వి గురునాధం, కుందూరి కొటి రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బాణావత్ హనుమా నాయక్, మాజీ ఎంపీటీసీ బాణావత్ ఠాగూర్ నాయక్, శ్రీను నాయక్, హనుమంతరావు నాయక్, దర్మా నాయక్, జీబ్రా నాయక్, బాలు నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి శివాలయంలో ఘనంగా శంకర జయంతి



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ )లేపాక్షి మండల కేంద్రంలోని వీరభద్రాలయానికి సమీపాన ఉన్న శివాలయంలో శుక్రవారం రాత్రి శంకర జయంతి ఉత్సవాలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అర్చకులు శ్రీనివాస్ కుమార్ వేదోక్తంగా శంకర జయంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరాచార్యుల జీవిత చరిత్రను అర్చకులు శ్రీనివాస్ కుమార్ వివరించారు.

## డాక్టర్ గద్దె ఏడుకొండలును సన్మానించిన పిడుగు శ్రీనివాసులు




పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం ఆయుర్వేద డాక్టర్ గా ఉన్న డాక్టర్ గద్దె ఏడుకొండలు జిల్లా డ్రగ్స్ ఆఫీసర్ గా నియమితులైన సందర్భంగా వారిని టిడిపి నాయకులు వార్డ్ నెంబర్ పిడుగు శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాయునేని రాఘవ జనసేన నాయకులు దిండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం హాజరైన డాక్టర్ కాళీ ప్రసాద్..



శుభోదయం న్యూస్, సంగెం: సంగెం మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఈరోజు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశం లో జనగణన కులగనన చేస్తానని ప్రకటించడంతో మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని చెప్పారు పరకాల నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు డి చంద్రమౌళి జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమారస్వామి, శేషాద్రి, సమ్మి రెడ్డి, రాజు, పగడాల రాజు, ముల్క ప్రసాద్, దేవేందర్ రెడ్డి,కుమార్, చేరాలు, శ్యామ్, గుండేటి పవన్, సాయి, శేఖర్, సారమ్మ,పాణి, రాజు, మురళీధర్, అనిల్, రమణ, బోగ కోటేశ్వర్, అల్లం కుమార స్వామి, వీరేశం, గోపాల్, కుమారస్వామి, బాబు, చిర్రబాబు,భోగి సంపత్, పోలబోయిన భద్రి,నంద్యాల సతీష్ జక్కా అరుణ గోనె ముకుందాం, నానవాస రాంబాబు,కృష్ణానగర్ రవి, కీసర వీరన్న,నాంపల్లి సంపత్, హనుమకొండ స్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఆహ్వానం...





మే 10,11 -2025 తేదిలలో
మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపం, సెంట్రల్ ఏ.సి ఏలూరు-ఆంధ్రప్రదేశ్
ఆహ్వానము

గౌ. చిప్పకుర్తి శ్రీనివాస్ గారు... మంచిర్యాల

శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువుల్లో భాగంగా తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్రమాలు చేస్తున్నాము.
ఈ నేపథ్యంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సి.ఈ.ఓ. కత్తిమండ ప్రతాప్ గారి సారథ్యంలో మే10,11-2025 శని, ఆదివారాలలో ఏలూరు జిల్లా, ఏలూరు పట్టణం మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపం, సెంట్రల్ ఏ.సి నందు రెండు రోజులపాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు – శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవముల కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము. ప్రపంచ కవితోత్సవం – సాహిత్య సదస్సులు – కళాప్రదర్శనలు – పుస్తకావిష్కరణలు తదితర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా ప్రపంచ సాహిత్య మరియు కళారంగ చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డులను కైవసం చేసుకోనుంది.
ఈ బృహత్తరమైన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు కార్యక్రమంలో మీరు భాగస్వాములై విజయవంతం చేయగలరు.

సాహిత్యాభినందనలతో...
కొల్లి రమావతి –శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్

శుభోదయం న్యూస్ మంచిర్యాల జిల్లా... మే నెల 10, 11 తేదీలలో ఏలూరు లో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు మంచిర్యాల జిల్లాకు చెందిన చిత్రకారుడు, ఆర్ట్ టీచర్ చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ గా, సామాజిక వేత్తగా చేస్తున్న సేవలకు గాను చిప్పకుర్తి శ్రీనివాస్ కు శ్రీ శ్రీ కళావేదిక పట్టాభిషేక మహోత్సవానికి ఆహ్వానం అందింది... శ్రీనివాస్ ఈ సందర్భంగా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు... ఈ ఆహ్వానం పట్ల ప్రముఖులు, చిత్రకారులు హర్షం వ్యక్తం చేశారు...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):స్వతంత్ర భారతావనిలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగా సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ అనుగునంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించాం తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో తెలంగాణ బీసీ మంత్రులు, నేతలతో కలిసి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి ధన్యవాదాలు తెల్పడం జరిగింది కులగణన క్రెడిట్ రాహుల్ గాంధీ గారిదే కేంద్రం జనగణన తో పాటు కులగణన నిర్ణయం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వ విజయం తెలంగాణ మోడల్ ను కేంద్రంలోని బీజేపీ అనిఅసరిస్తోంది కుల గణన పై కేంద్రం నిర్ణయం తో రాహుల్ ఆశయం నెరవేరింది రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం కుల గణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించింది అని అన్నారు??

## ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నుండి ఉత్తమ విద్య విధానం తో ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన చేసిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు కొండ సురేఖ విద్యా విధానంపై పెద్ద మొత్తంలో బడ్జెట్ పెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కిల వరంగల్ లో గత 21 సంవత్సరాలుగా ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటైన రిజల్ట్ ఇస్తూ పిల్లల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కిల వరంగల్ లో మీ పిల్లలను చేర్పించాలని కోరుతూ వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంటెస్టెండ్ కార్పొరేటర్ బెడద వీరన్న37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని దూడయ్య యాదవ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ కాలేజీ లెక్చరర్స్ శ్రీనివాస్ . సురేందర్ రెడ్డి రాములు. సిహెచ్ రాజు. కె ప్రసాద్. మేడం శుక్లాంబరం మేడం రజిత.జి రాజేందర్. వి వేణు స్థానిక నాయకులు సిరబోయిన కిరణ్. తగరపు సాగర్. బరిగెల ప్రభాకర్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెడద వీరన్న మాట్లాడుతూ ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ప్రవేట్ కళాశాలలో పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేయడం మెరిట్ విద్యార్థులను దొరక పట్టుకొని కాలేజీలకు పేరు వచ్చే విధంగా చేసుకోవడమే తప్ప విద్య వ్యవస్థపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత ప్రత్యేక చొరవతో ప్రభుత్వ కళాశాలలో మీ పిల్లలను చేర్పించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్యులు కొండ సురేఖ పిలుపుమేరకు ప్రభుత్వ కళాశాలలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ గత 21 సంవత్సరాలుగా ప్రభుత్వ కళాశాల తన సొంత పిల్లలు లాగా విద్యను బోధిస్తున్న ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాల కిల వరంగల్ లో మీ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని కోరడం జరిగింది.??

## తెలంగాణ చీఫ్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.



రామగుండం, మండలం రిపోర్టర్– తిరుపతి, శుభోదయం న్యూస్) : డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీ రామకృష్ణ రావు గారికి రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయిలో సీఎస్ పదవి ఉంటుంది. అటువంటి పదవిలో రామకృష్ణ రావు నియామకం అవ్వడం ఆనందకరం. ఆయన్ను చీఫ్ సెక్రటరీగా నియమించిన ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం, అని పేర్కొన్నారు. అలాగే, ఆయన అనుభవం, పరిపాలనా నైపుణ్యం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో మరింత పురోగతి సాధిస్తారని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-02: ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 ,



అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు.ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జినేక్స్ సీడ్స్ వరి పంట క్షేత్ర ప్రదర్శన




వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మే2 : నారుమడి సిద్ధం చేసుకునే ముందు మెలిమి రకాలతో నారు మడిని చేసుకున్నట్లయితే మంచి దిగుబడులతో పాటు అధిక లాభాలు ఆర్జించవచ్చని జినెక్స్ సీడ్ కంపెనీ రీజినల్ మేనేజర్ కోటి రెడ్డి అన్నారు. ఈ మేరకు వర్గల్ మండల కేంద్రంలో శుక్రవారం జీనేక్స్ సీడ్స్ ఇండియా వారి సౌజన్యంతో జీపీ హెచ్ 699 వరి రకానికి సంబంధించి అవగాహన కల్పించారు. జీపీ హెచ్ 699 వరిని వర్గల్ గ్రామానికి చెందిన నాగిరెడ్డి పల్లి నాగులు అతని సొంత వ్యవసాయ భూమిలో ఒక ఎకరం భూమిలో సాగు చేశారు. దీంతో అధిక దిగుబడి రావడంతో జినేక్స్ సీడ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాలలోని దాదాపు 100 మంది రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రైతు నాగులును జినెక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ జినెక్స్ సీడ్స్ ద్వారా జిపిహెచ్ 699 దొడ్డు రకం వరి సాగు చేయడంతో అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. పంటల్లో వచ్చే పురుగులు, దోమల మచ్చలు, తెగుల గురించి రైతులు నష్టపోకుండా సలహాలు సూచనలను తెలియజేశారు. జీపీ హెచ్ 699 వరి రకం ఎగరానికి దాదాపు 35 నుంచి 40 క్వింటాళ్లు వస్తుందని రైతులకు తెలిపారు. జినెక్స్ సీడ్స్ మొక్కజొన్న, పత్తి, వివిధ రకాల విత్తనాలు లభిస్తాయని రైతులకు జినెక్స్ సీడ్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ కోటిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఈరమైన నర్సింలు, పసుల యాదగిరి, పసుల భిక్షపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వారం నా తల్లి ఆశీస్సులతో అన్నదానం చేసి ఎంతో మంది గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చండం నా పూర్వ జన్మ పుణ్యం :లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్.



**లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) మండల పరిధిలోని లేపాక్షి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమతి కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ ఈ రోజు (02/05/2025)దాదాపు 75 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది.కరణం శ్రీ రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్తులకు(గర్భిణి లకు )భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.**

## కిశోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమం



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం కడనూతలమెయిన్ అంగన్వాడీ కేద్రంలో శుక్రవారంసూపర్వైజర్ కోటేశ్వరిఅధ్వర్యంలో కిషోరివికాసం వేసవిశిక్షణకార్యక్రమమంనిర్వహించడంజరిగింది. ఈనెలరెండవతేది నుండిజూన్10వరకురాష్ట్ర వ్యాప్తంగాఅన్నిగ్రామాలలోఈ శిక్షణాకార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలోమేరెండోతారీకున బాలికలనుఒకరినొకరుపరిచయం చేసుకోవడంలక్ష్యాలు




నిర్ధారించుకోవడం,కిషోరీబాలికల అవగాహనసదస్సువారంలో మంగళవారం,శుక్రవారంప్రతి గ్రామంలోకిషోరీబాలికలకు అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులనుండిరక్షణ,బాల్య వివాహాలనుఅరికట్టడం,బాలికావిద్య,చట్టాలపైఅవగాహన కల్పించనున్నామన్నారు. పైకార్యక్రమంలోమహిళసంరక్షణకార్యదర్శిజయశ్రీ,ఏఎన్ఎంమేరి,సుప్రజ,అంగన్వాడికార్యకర్తలు బాలాత్రిపురసుందరి,నిర్మల,కిషోరీబాలికలు,తదిరులుపాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేత అవార్డు అందుకున్న తహసిల్దార్ కృష్ణయ్య..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి పై ప్రజలకు మంచిగా అవగాహన కలిగినందుకు దేవరకద్ర తాసిల్దార్ కృష్ణయ్య జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేత ఘనంగా శాలువాతో సన్మానం చేయించుకొని అవార్డు అందుకున్నారు. కలెక్టర్ చేత అవార్డు అందుకున్న కృష్ణయ్యకు పలువురు అధికారులు నాయకులు మీడియా మిత్రులు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవార్డులు మునుముందు మరెన్నో అందుకోవాలని నాయకులు కోరారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో నూతన మండల జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు రమేష్ చారి, ప్రాణేష్ చారి, అధ్యక్షులు ఎండి షఫీ, ఉపాధ్యక్షులు ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్ ఐ శరత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

):నియోజకవర్గ పరిధిలో భూత్పూర్ మండల పరిధిలోని కప్పేట గ్రామంలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అర్చకులు ప్రత్యేకంగా హెూమాలు నిర్వహించి బొడ్రాయి పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఒక పండుగ వాతావరణం తలపించింది. ఈ పూజా కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

): ప్రతినిధి శ్రీకాంత్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దపల్లి జిల్లా లో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లి లోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు

## విద్యార్థులను అభినందించిన ఎంఈఓ బలరాం..

దేవరకద్ర పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం ఎంఈఓ బలరాం అభినందించారు. మండల పరిధిలోని డోకూర్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు పి.బలరామ్ తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సింధుజ 494 మొదటి స్థానం జే అశ్విన్ ఫోర్ ఎయిట్ ఫోర్ రెండవ స్థానము ఎస్ కార్తీక్ 484 కే పల్లవి 478 మూడవ స్థానంలో సత్తా చాటారు. ఉపాధ్యాయులు సునీత దమయంతి శ్రీపాల్ రెడ్డి జయకుమార్ అన్వర్ మాధురి చందన అభినందించారు.

## విద్యార్థులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మండల:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నవజ్యోతి హై స్కూల్ 120 విద్యార్థులకు 500 పైన మార్కులు సాధించడంతో పాటు 100% ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు..అనంతరం కరస్పండెంట్ ఇందిరా మాలిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదిగా నగదు పురస్కారం అందజేసి.. విద్యార్థులను శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణ రెడ్డి,ఉపాధ్యాయులు రాంరెడ్డి, సంతోష్, మోహన్ రావు, వీణ, సుధారాణి శ్రీ లక్ష్మి, రవి కుమార్ నారాయణ రావు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన ...మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్త రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులు అయిన వెంటనే స్పందించి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయనకు సంబంధించిన ఎఫ్ ఐ అర్ కాపీలు మరియు పోస్టుమార్టం రిపోర్టులను బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన ఇన్సూరెన్స్ ?2,00,000/- (రెండు లక్షల) రూపాయల చెక్కును వారి సతీమణి నవ్యకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలియజేశారు. ఉద్యమంలోంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అని, పేద మరియు బడుగు బలహీన వర్గాల, రైతుల పక్షపాతి భారాస పార్టీయేనని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## పి.డి.ఎస్.యు. చిలమత్తూరు మండల నూతన కమిటీ ఎన్నిక

చిలమత్తూరు:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పి.డి.ఎస్.యు.) చిలమత్తూరు మండల నాయకుల సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో నూతన మండల కమిటీని ఏర్పాటు చేసి, భవిష్యత్తులో విద్యార్థుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగించాలన్న సంకల్పంతో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి పి.డి.ఎస్.యు. జిల్లా కమిటీ సభ్యుడు సాయిరాం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి, జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ హాజరయ్యారు. వారు విద్యార్థి సంఘాల పాత్రను, ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రసంగిస్తూ, విద్యా రంగంలో విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరాన్ని ఉటంకించారు. ఈ సమావేశంలో కొత్తగా 15 మందితో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అవినాష్ మండల అధ్యక్షుడిగా, జగదీష్ మండల కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. అలాగే మంజోజ్, షాహీద్ బాబా మండల ఉపాధ్యక్షులుగా ఎంపిక కాగా, హేమంత్, నవీన్ సహాయ కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా మరో 9 మంది యువ నేతలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు తరచూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల లోపం, రహదారి, వసతి సమస్యలు, పరీక్షా విధానాలు, స్కాలర్‌షిప్‌లు పొందడంలో జాప్యం వంటి అనేక అంశాలను పరిష్కరించేందుకు మేము మండల వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పి.డి.ఎస్.యు. నాయకులు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. సమావేశం అనంతరం నాయకులు వేదికపై కలిసి సంయుక్తంగా తలపట్టి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. విద్యార్థి సమస్యలపై దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధంగా ఉన్నామని, విద్యార్థుల హక్కులు సాధించేందుకు అన్ని వేదికల్లో న్యాయబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తామని పి.డి.ఎస్.యు. నేతలు స్పష్టం చేశారు. చిలమత్తూరు మండలంలో ఈ సమావేశం స్థానికంగా మంచి చైతన్యాన్ని సృష్టించినట్టు విద్యార్థులు పేర్కొన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి హుజురాబాద్ లో ఘన సన్మానం

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హుజూరాబాద్ పట్టణం సైదాపూర్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయం లో వెంకట్రావుపల్లి లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ పొందిన పెద్ద పేట రమేష్ ను టా. ప్ర. జిల్లా అధ్యక్షులు జనార్ధన్ ఘనంగా సన్మానించారు. అనంతరం టా. ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ. మూడు దశాబ్దాలుగా భావి భారత పౌరుల విద్యాభివృద్ధి కొరకు ఉపాధ్యాయునిగా ఉత్తమ సేవలందించిన రమేష్ ని ఈ సందర్భంగా అభినందించినారు.పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ విశ్రాంతి తీసుకుని హాయిగా తమ జీవితాన్ని గడపవలసినటువంటి తరుణంలో పెండింగ్ డీఏ ల కొరకు పిఆర్సి కొరకు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడము ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు. మార్చ్ 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ అందరికి వెంటనే పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని..

# : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్ నడిపిస్తున్న మమత హాస్పిటల్ ను సీజ్ చేయాలి



## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్

రామగుండం, మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): జిల్లా వైద్య అధికారిని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ, నిబంధన మేరకే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ వైద్య శాఖ అధికారి శ్రీమతి అన్న ప్రసన్న, గోదావరిఖని పట్టణంలోని మమత హాస్పిటల్,ను తనిఖీ చేశారని, దాన్ని కొంత మంది రాజకీయ నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వారికి హితవు పలికింది. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్లో డి ఎం అండ్ హెచ్ ఓ, శ్రీమతి అన్న ప్రసన్న గారి ని శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు కలవడం జరిగింది పెద్దపెల్లి జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా అధికారిగా తనిఖీ చేస్తే తప్పు ఏందని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు ప్రశ్నించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకే జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖ అధికారి శ్రీ మతి అన్న ప్రసన్న తనిఖీ చేస్తుందని, అందులో భాగంగానే గోదావరిఖని పట్టణంలోని మమత హాస్పిటల్,ను, తనిఖీ చేశారని అన్నారు మమత ఆసుపత్రిలో, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా, గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణకు సంబంధించిన స్కానింగ్ మిషన్ ఏర్పాటుచేసి ఎలాంటి అనుమతి లేకుండా నడిపిస్తుంటే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ స్కానింగ్ మిషన్ ను నడిపిస్తున్న ఆసుపత్రి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, కొంతమంది రాజకీయ నాయకులు వారికి మద్దతు తెలపడం బాధాకరమన్నారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి రాజకీయ నాయకులు మద్దత అంటూ ప్రశ్నించారు, తన విధిలో భాగంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు, తప్పుడు మార్గంలో ఆసుపత్రిని నిర్వహిస్తున్న నిర్వాహకులకు మద్దతు తెలుపుతున్న రాజకీయ నాయకులు మరోసారి ఆలోచన చేయాలన్నారు, అక్రమంగా డిఎం అండ్ హెచ్ ఓ పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు, విజ్ఞప్తి చేశారు, మాజీ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ గారిని మాజీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ని మమత ఆసుపత్రి నిర్వాహకులు పావులుగా వాడుకుంటున్నారని అన్నారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 2023 నుండి, లింగ నిర్ధారణ మిషన్ వినియోగిస్తున్న ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేసి, నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, జిల్లా కలెక్టర్ శ్రీకోయ శ్రీహర్ష వారిని కూడా కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని, జిల్లా మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని కూడా, కలవనున్నట్లు వారు వెల్లడించారు. పెద్దపెల్లి జిల్లా వైద్య శాఖ అధికారిని కలిసిన వారిలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బిజినెస్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా కో కన్వీనర్ సంకనపల్లి లక్ష్మయ్య, బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కట్టుకూరి సందీప్ కారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి మండల అధ్యక్షులు, బోసెల్లి నారాయణ, కన్నూరి బాపు, కాటుకూరి సంతోష్, కనుకుంట్ల రమేష్ తదితరులు ఉన్నారు.

శుభోదయం

సంపాదకీయం

# చివరకు కులగణన వైపే మొగ్గు

## (విశ్లేషణ)

కులగణన ప్రతిపాదనపై గత కొన్నేళ్లుగా కారాలూ మిరియాలూ నూరుతూ వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు తన వైఖరి మార్చుకుంది. వచ్చే జనగణనతోపాటే కులగణన కూడా చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ బుధవారం నిర్ణయించటం దేశ చరిత్రలో ఒక కీలకమైన మలుపు. అయితే ఇప్పటికే అయిదేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న జనగణన ఎప్పుడు ప్రారంభిస్తారన్న అంశంలో స్పష్టత లేదు. స్వాతంత్ర్యానంతరం అణగారిన కులాలు సైతం విద్యావకాశాలను అందుకోవటం, ఉన్నతోద్యోగాలు సాధించటం వంటి పరిణామాల కారణంగా ఆ వర్గాల్లో చైతన్యం పెరిగింది. జనాభా దామాషా ప్రాతిపదికన అవకాశాలు దక్కటం లేదన్న అసంతృప్తి ఎక్కువైంది. అందుకే కులగణన జరపాలన్న డిమాండ్ ముందుకొచ్చింది. దేశంలో దీన్ని మొట్టమొదట స్వాగతించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. **2021**లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కులగణన జరపాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి పంపింది. **2024** జనవరిలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వేగవంతంగా, శాస్త్రీయంగా కులగణన నిర్వహించారు. బిహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు సైతం కులగణన చేశాయి. అయితే బీజేపీ మొదటినుంచీ ఈ డిమాండును వ్యతిరేకించింది. **2021** జులై **20** నాడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చిన ఆనాటి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 'జనగణనలో ఎప్పటిలా ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా లెక్కల సేకరణ మినహా ఇతర కులాల లెక్కింపు జరపరాదన్నది కేంద్రప్రభుత్వ విధానపరమైన నిర్ణయం' అని ప్రకటించారు. బయట ఎక్కడా నేరుగా కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు ప్రకటనలు చేయకపోయినా, సమాజాన్ని విచ్ఛిన్నం చేయటానికి కాంగ్రెస్ కులాన్ని ఉపయోగించుకుంటున్నదని విమర్శించేవారు. మొన్నటికి మొన్న పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు నావికాదళ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను మతం ఏమిటో కనుక్కుని కాల్చిచంపటాన్ని ప్రస్తావించి 'వారడిగింది మతం... కులంకాదు' అని ఛత్తీస్‌గఢ్ బీజేపీ ట్వీట్ చేసింది. అయితే కులగణన చేయటమే సరైందని ఆరెస్సెస్ భావిస్తున్నదని రెండు నెలల క్రితం ఒక ఆంగ్లపత్రిక వెల్లడించినప్పటినుంచీ దీనిపై కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవచ్చున్న అంచనాలు మొదలయ్యాయి. జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా జరిగితే దేశంలో దాదాపు వందేళ్ల తర్వాత ఆ ప్రక్రియ మళ్లీ అమల్లోకొచ్చినట్టవుతుంది. ఆఖరుసారి వలస పాలకుల హయాంలో **1931**లో కులాలవారీ జనాభా లెక్కేశారు. అప్పట్లో **4,147** కులాలున్నట్టు తేల్చారు. **1901**లో ఈ సంఖ్య **1,646**. తర్వాత **1941**లో కూడా కొంతవరకూ జనాభా లెక్కల్లో కులాన్ని గణించారుగానీ రెండో ప్రపంచయుద్ధ కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తున్నారు. పీపుల్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు **1992**లో జరిపిన ఒక సర్వే ప్రకారం దేశంలో **4,635** కులాలున్నాయి. **2010**లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కులగణన నిర్వహిస్తామని వాగ్దానం చేశారు. అనంతరం సాంఘికార్థిక సర్వేకింద **2011-12** మధ్య ఆ లెక్కలు తీశారు. కానీ ఆ డేటాను బయటపెట్టలేదు. ఇటీవల జనగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం మొదలైంది. మతంపై ప్రధానంగా కేంద్రీకరించే బీజేపీ ఇందుకు ససేమిరా సమ్మతించబోదని, అందువల్ల ఎన్నికల్లో కులగణన తనకు ప్రధాన ఆయుధంగా మారుతుందని ఆ పార్టీ భావించింది. కానీ బీజేపీ హఠాత్తుగా మనసు మార్చుకోవటంతో కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నినాదం లేకుండా పోయింది. అణగారిన కులాలు అడిగాయని కాదు... కులం ఒక వాస్తవం అయినప్పుడూ, సమాజంపై దాని ప్రభావం అమితంగా వున్నప్పుడూ ఎవరి సంఖ్య ఎంతో తేల్చటం ప్రభుత్వాల బాధ్యత. ఇన్నాళ్లూ దాన్ని విస్మరించారు. ఇందువల్ల రెండు రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంక్షేమ ఫలాలు లక్షిత వర్గాలకు సరిగా చేరటం లేదు. ఇప్పటికీ విద్యాగంధం అంటని, ప్రభుత్వ పథకాల సంగతే తెలియని కులాలవారు గణనీయంగావున్నారు. ఫలితంగా బడ్జెట్‌లలో గర్వంగా ప్రకటించుకునే పథకాలు ఆచరణలో నిరుపయోగం అవుతున్నాయి. ఇక ఇంద్ర సాహ్నీ కేసులో రిజర్వేషన్లు **50** శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిర్ణయం కోటా పెంపు ప్రయత్నాలకు అవరోధమవుతోంది. సమస్య వుందని ప్రభుత్వాలకు తెలిసినా, కొత్తగా తెరపైకొస్తున్న కులాలకు న్యాయం చేద్దామనుకున్నా అసాధ్యమవుతున్నది. అన్ని రంగాల్లోనూ ఆధిపత్య కులాల హవా కొనసాగుతోంది. సమయానుకూల నిర్ణయాలు తీసుకోవటంలో, గాలివాలుకు అనుగుణంగా దూసుకెళ్లటంలో బీజేపీ దరిదాపుల్లోకొచ్చే రాజకీయపక్షం మరొకటి లేదు. వాస్తవానికి గత లోక్‌సభ ఎన్నికల ముందూ... మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భాల్లో కులగణనపై కేంద్రం నిర్ణయం ప్రకటిస్తుందని అందరూ భావించారు. అలాచేస్తే కాంగ్రెస్ డిమాండుకు తలొగ్గినట్టయ్యేది. పహల్‌గామ్ మారణకాండపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నవేళ కులగణన నిర్ణయం తీసుకోవటంతో అది తన ఘనతేనని కాంగ్రెస్ చెప్పుకునే పరిస్థితి లేకుండాపోయింది. పైగా కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలోవున్నా కులగణన జోలికి పోకపోవటం... **2011-12**లో ఆ పని చేసినా దాన్ని సామాజికార్థిక సర్వేగా చెప్పటం ఆ పార్టీకి పెద్ద మైనస్. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ తీసుకున్నా తాజా నిర్ణయం నిస్సందేహంగా బీజేపీకి ఉపకరిస్తుంది. అయితే దీని వెంబడి రాగల ఇతరేతర డిమాండ్లతో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందన్నది చూడాలి.

# పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల మధ్య, భారతదేశానికి అమెరికా భారీగా సైనిక సహాయం..!

పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తత మధ్య, భారతదేశం అమెరికా నుండి భారీగా సైనిక సహాయం పొందబోతోంది. భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల విలువైన యుద్ధ పరికరాలు, లాజిస్టిక్స్ సరఫరా చేసే ప్రతిపాదనను అమెరికా డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ఆమోదించింది. పెంటగాన్ కింద పనిచేస్తున్న డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ (%ణూజూా%) సైనిక సరఫరాకు అవసరమైన సర్టిఫికేట్ ఇచ్చిందని, ఈ విషయాన్ని %ఖూ% కాంగ్రెస్‌కు తెలియజేసిందని అమెరికా విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ సమయంలో ఆయుధాల సరఫరాకు అమెరికా ఆమోదం లభించింది. నియంత్రణ రేఖ వద్ద రెండు వైపుల నుండి నిరంతర కాల్పులు జరుగుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇంతలో, పాకిస్తాన్ ఎల్ఓసి దగ్గర పెద్ద ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సమయంలో అమెరికా నుండి సైనిక హార్డ్‌వేర్ సరఫరాకు అనుమతి పొందడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఫ్రేమ్‌వర్క్ కింద భారతదేశం-అమెరికా సహకారంతో 'ఫారిన్ మిలిటరీ సేల్స్' మార్గం ద్వారా సరఫరాలను ప్రతిపాదించారు. 'ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ సంబంధిత పరికరాలను భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో విదేశీ సైనిక అమ్మకానికి ఆమోదించాలని విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంది' అని అమెరికా రీడౌట్ తెలిపింది. సి-విజన్ డాక్యుమెంటేషన్, లాజిస్టిక్స్ ఇతర సంబంధిత అంశాలతో పాటు, "సి-విజన్ సాఫ్ట్‌వేర్," "రిమోట్ సాఫ్ట్‌వేర్" కొనుగోలుకు భారతదేశం యాక్సెస్ కోరిందని ప్రకటనలో పేర్కొంది. ప్రతిపాదిత సామాగ్రిపై భారత అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. భారతదేశానికి సరఫరా చేసిన సైనిక పరికరాల అంచనా ధర 131 మిలియన్ డాలర్లు అని అమెరికా రీడౌట్ తెలిపింది. ఆ ప్రకటన ప్రకారం, ఈ ప్రతిపాదిత అమ్మకం అమెరికా విదేశాంగ విధానం, జాతీయ



భద్రతా లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది ఎందుకంటే ఇది అమెరికా-భారతదేశం వ్యూహాత్మక సంబంధాన్ని బలోపేతం చేయడానికి, ఇండో-పసిఫిక్, దక్షిణా సియా ప్రాంతాలలో రాజకీయ స్థిరత్వం, శాంతి %-% ఆర్థిక పురోగతికి ముఖ్యమైన శక్తిగా మిగిలి ఉన్న ప్రధాన రక్షణ భాగస్వామితో భద్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.' అని అమెరికా పేర్కొంది. ప్రతిపాదిత అమ్మకం భారతదేశం తన సముద్ర డొమైన్ అవగాహన, విశ్లేషణాత్మక సామర్థ్యాలు, వ్యూహాత్మక వైఖరిని బలోపేతం చేయడం ద్వారా ప్రస్తుత, భవిష్యత్తు ముప్పులను పరిష్కరించే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని అమెరికా తెలిపింది. ఈ వస్తువులు, సేవలను తన సాయుధ దళాలలో చేర్చడంలో భారతదేశానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆ ప్రకటన పేర్కొంది.

# పాకిస్తాన్ ను కోలుకోలేని దెబ్బ కొట్టిన భారత్.. దెబ్బకు ఫ్యూజులు ఔట్

: భారత సైన్యం పశ్చిమ సరిహద్దుల్లో అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థలను మోహరించి, పాకిస్థాన్ సైనిక విమానాలు, డ్రోన్లు, గైడెడ్ మిస్సైళ్ల సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీస్తోంది. ఈ వ్యవస్థలు గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సిగ్నల్స్‌ను జామ్ చేస్తూ, పాక్ సైన్యం లక్ష్యాలను గుర్తించడంలో గందరగోళానికి గురిచేస్తున్నాయి. ఈ చర్యలు భారత్‌కు యుద్ధ రంగంలో వ్యూహాత్మక ఆధిపత్యాన్ని అందిస్తున్నాయి. పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడి తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దాడి వెనుక పాకిస్థాన్ ఉన్నట్లు భారత్ గుర్తించింది. దీంతో దౌత్య సంబంధాలను తెంచుంది. అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇక ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు ప్రధాని మోదీ సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఈ తరుణంలో పాకిస్థాన్ కూడా భారత కదలికలను గమనిస్తోంది. ఇందుకు నిఘా వ్యవస్థను ఉపయోగిస్తోంది. అయితే భారత్ పాకిస్థాన్ నిఘా వ్యవస్థ కళ్లకు గంతలు కడుతోంది. 2024 సెంటర్ ఫర్ ల్యాండ్ వార్ఫేర్ స్టడీస్ నివేదిక ప్రకారం, భారత సైన్యం వద్ద సుమారు 50 అత్యాధునిక ఉగి వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. ఇవి GPS (అమెరికా), GLONA(రష్యా), BeiDou((చైనా) వంటి నేవిగేషన్ వ్యవస్థల సిగ్నల్స్‌ను సమర్థవంతంగా అడ్డుకుంటాయి. ఈ వ్యవస్థలు పాక్ సైనిక విమానాలు, డ్రోన్లు, మిస్సైళ్లు లక్ష్యాలను గుర్తించకుండా చేస్తాయి, దీంతో యుద్ధ రంగంలో పాక్ సైన్యం సమాచార గందరగోళంలో చిక్కుకుంటుంది.

యుద్ధ విమానాల్లో..

భారత వాయుసేన రఫేల్ యుద్ధ విమానాల్లోని SPECTRA సూట్స్ కూడా శత్రు రాడార్, నేవిగేషన్ సిగ్నల్స్‌ను జామ్ చేయగలవు. అదేవిధంగా, భారత నావికాదళం వినియోగించే శక్తి ఉగి సిస్టమ్స్ సముద్ర రంగంలో శత్రు నేవిగేషన్‌ను అడ్డుకునే సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఈ వ్యవస్థలు భారత సైన్యానికి బహుముఖ రక్షణ, దాడి సామర్థ్యాలను అందిస్తున్నాయి.

పాకిస్థాన్ **EW** సామర్థ్యాలు..

పాకిస్థాన్ వద్ద సొంతంగా తయారు చేసిన **EW** వ్యవస్థలు లేవు. ఇది చైనా నుంచి దిగుమతి చేసుకున్న DWL-002, Zarba Coastea EW సిస్టమ్స్‌తో పాటు కమర్షియల్ జామర్‌లపై ఆధారపడుతోంది. అయితే, ఈ వ్యవస్థలు భారత్‌కు వ్యతిరేకంగా పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నాయి. భారత **EW** వ్యవస్థల బలమైన జామింగ్ సామర్థ్యం ముందు పాక్ సిస్టమ్స్ బలహీనంగా ఉన్నాయి. ఫలితంగా, పాక్ సైన్యం యుద్ధ రంగంలో సమర్థవంతమైన ప్రతిస్పందనను అందించలేకపోతోంది.

భారత్ చర్యల ప్రభావం..



పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత, భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. ఈ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ ఏప్రిల్ 30 నుంచి మే 23 వరకు పాక్ సైనిక, పౌర, రవాణా విమానాలకు నోటీస్ టు ఎయిర్‌మెన్ జారీ చేసింది. దీంతో పాకిస్థాన్ తన విమానాలను భారత గగనతలం మీదుగా కాకుండా చైనా, శ్రీలంక వంటి దేశాల గగనతలాల మీదుగా మళ్లించింది. ఈ చర్య పాక్ విమానయాన రంగంపై గణనీయమైన ఆర్థిక, లాజిస్టిక్ ఒత్తిడిని కలిగించింది. పాకిస్థాన్ తన గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేసినప్పటికీ, భారత **EW** వ్యవస్థల జామింగ్ సామర్థ్యం కారణంగా దాని సైనిక, పౌర నేవిగేషన్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితి సరిహద్దు ప్రాంతంలో రోజువారీ కార్యకలాపాలను కూడా దెబ్బతీస్తోంది.

భారత్ బహుముఖ ఆధిపత్యం

భారత్ **EW** వ్యవస్థల మోహరింపు ద్వారా యుద్ధ రంగంలో బహుముఖ ఆధిపత్యాన్ని సాధిస్తోంది. ఈ వ్యవస్థలు సైనిక లక్ష్యాలతో పాటు, శత్రు దేశం యొక్క రవాణా, సమాచార వ్యవస్థలను కూడా దెబ్బతీస్తాయి. ఉదాహరణకు, రఫేల్ విమానాల్లోని SPECTRA సూట్స్ శత్రు రాడార్‌లను గుర్తించి, వాటిని తప్పుదారి పట్టించగలవు. అదేవిధంగా, నావికాదళం శక్తి సిస్టమ్స్ సముద్ర రంగంలో శత్రు నౌకల నేవిగేషన్‌ను అడ్డుకుంటాయి. అదనంగా, భారత్ ఇటీవల కొత్తగా అభివృద్ధి చేసిన DRDO రూపొందించిన 'సమ్యుక్త' ఉగి సిస్టమ్‌ను కూడా మోహరించింది. ఈ సిస్టమ్ బహుళ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లలో సిగ్నల్స్‌ను జామ్ చేయగలదు, ఇది పాక్ సైన్యం ఉపయోగించే ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలను కూడా అడ్డుకుంటుంది. భారత సైన్యం అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థలు పాకిస్థాన్ సైనిక సామర్థ్యాలను గణనీయంగా బలహీనపరుస్తున్నాయి. ఈ వ్యవస్థలు శత్రు నేవిగేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థలను అడ్డుకోవడం ద్వారా యుద్ధ రంగంలో భారత్‌కు వ్యూహాత్మక ఆధిపత్యాన్ని అందిస్తున్నాయి. పాకిస్థాన్ పరిమిత **EW** సామర్థ్యాలు, భారత్ చర్యల ముందు పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నాయి

# భారత్ ఈ పని చేస్తే పాకిస్తాన్ లో మిగిలేది బొద్దింకలే.. ఉగ్రవాదుల కంటే అవే బెస్ట్ లే! కానీ ఇది ఎలా సాధ్యమంటే?

: భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. కాశ్మీర్లో పాకిస్తాన్ ఉగ్రవాదులతో కొనసాగించిన మారణ హోమం పైన ఎట్టి పరిస్థితుల్లోనూ తీవ్ర ప్రతీకారం తీర్చుకోవాలని భారతీయులు కోరుకుంటున్నారు. మరోవైపు సైన్యం కూడా ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో సమర సన్నాహాలు ప్రారంభించింది. అయితే యుద్ధమంటూ మొదలైతే అది ఎటువైపు వెళుతుందో చెప్పలేమని నిపుణులు పేర్కొంటున్నారు. ఎందుకంటే భారత్ పాకిస్తాన్ రెండు కూడా న్యూక్లియర్ క్షిపణులు కలిగి ఉన్న దేశాలు. ఈ నేపథ్యంలో అణు యుద్ధం జరిగితే 15 కోట్ల మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఒక అధ్యయనం చెబుతోంది. అంటే ప్రపంచ పటం నుంచి పాకిస్తాన్ అనే దేశం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉంది. అయితే దేశమంతా తుడిచిపెట్టుకుపోయిన కేవలం ఒక జీవి మాత్రం బతికి పోతుంది అని చెబుతున్నారు. అదే కాక్రోచ్ లేదా బొద్దింక. ప్రపంచంలో 4,000కు పైగా బొద్దింక జాతులు ఉన్నాయి, అందులో కేవలం 30 మాత్రమే మనుషుల వద్ద ఉంటాయి. వీటిని చూడటానికి ఎంతో అసహ్యంగాను మురికి ప్రదేశాల్లోనూ నివసిస్తుంటాయి. బొద్దింకలు ఉన్నాయి అంటే ఆ ప్రదేశం అపరిశుభ్రంగా ఉంది అని అర్థం. ఇవి ఆహార పదార్థాల పైన ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆవాహార పదార్థాల పైన పాకితే ఆహారం అపరిశుభ్రం అవుతుంది. బొద్దింకల కాళ్లలో టిబి, టైఫాయిడ్ వంటి వ్యాధికారక బాక్టీరియాలు ఉంటాయి. బొద్దింక చరిత్రలోకి వెళ్ళినట్లయితే ఇవి 300 మిలియన్ల సంవత్సరాలుగా భూమిపై ఉన్నాయి. మనిషితో పోల్చి చూసినట్లయితే ఇవి మానవుల కంటే 100 రెట్లు ముందు నుంచి బతికాయి. డైనోసార్లు సైతం అంతరించిపోయిన, మధ్యలో వేరే జీవజాతులు సైతం అంతరించిపోయిన బొద్దింక మాత్రం తరతరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి ప్రత్యేక కారణం బొద్దింకలు తల





లేకపోయినా కొన్ని వారాలు బతికే సామర్థ్యం కలిగి ఉంటుంది. అందుకే బొద్దింక జాతి అనేది తరతరాలుగా కొనసాగుతూనే ఉంది. ఇది కొద్దిపాటి ఆహారం తీసుకున్న 6 వారాల పాటు ఏమీ తినకుండా జీవించగలుగుతాయి. వీటి శరీరంలో 13 గుండె ఛాంబర్లు ఉంటాయి, 45 నిమిషాలపాటు ఆక్సిజన్ లేకపోయినా బ్రతికే సామర్థ్యం బొద్దింకలకు ఉంది. కొన్ని బొద్దింకలు మౌంట్ ఎవరెస్ట్ వంటి ప్రతికూల ప్రదేశాల్లో కూడా కనిపించాయని పరిశోధకులు చెబుతున్నారు. 1945లో హిరోషిమా బాంబ్ పేలుడు తర్వాత కూడా అక్కడ బొద్దింకలు చనిపోకుండా బతికినట్లు గుర్తించారు. ఆటంబాంబు పేలిన తర్వాత వెలువడిన అధిక రేడియేషన్‌లో ఇవి కూడా చనిపోతాయని అంతా భావించారు కానీ అవి బతికినట్లు మిత్‌బస్టర్ రీసెర్చ్ చూపింది. బొద్దింకలు బైండింగ్ గ్లూ, సబ్బు, కాగితాలు, వెంట్రుకలు, మలమూత్రం, చెత్తాచెదారం వంటివి కూడా తింటాయి. తినేందుకు ఏదీ దొరకకపోయినా శరీర ఉష్ణోగ్రత తగ్గించుకుని ఇది ఎక్కువ కాలం జీవించగలవు. అమెరికాలో కొన్ని బొద్దింకలు మద్యం కూడా సేవిస్తాయి. ఇక బొద్దింక వేగం విషయానికి వచ్చినట్లయితే. ఇవి 200 మైళ్ల వేగంతో పరుగెత్తగలవు. చిన్న రంధ్రాల నుంచీ లోపలికి చొచ్చుకుపోతాయి.

# ఆపిల్ పోటీలో చైనాకు భారత్ షాక్ - ఏడాదిలో 22 బిలియన్ డాలర్ల ఐఫోన్‌లు




: ఆపిల్ ఐఫోన్‌ల తయారీలో భారతదేశ వాటా ఏటికేడు పెరుగుతోంది, ఆపిల్‌కు గ్లోబల్ హబ్‌గా రూపాంతరం చెందేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఆపిల్ ఇంక్ , గత 12 నెలల్లో భారతదేశంలో 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను తయారు చేసింది. ఇది, అంతకుముందు సంవత్సరం కంటే దాదాపు 60 శాతం ఎక్కువ. సమాచారం ప్రకారం, ప్రస్తుతం, మొత్తం ఐఫోన్ల తయారీలో 20 శాతం ఈ దక్షిణాసియా దేశంలోనే (భారత్)? తయారవుతున్నాయి. అంటే, ప్రపంచవ్యాప్తంగా ప్రజల చేతుల్లో ఉన్న ప్రతి ఐదు ఐఫోన్లలో ఒకటి భారత్‌లో అసెంబుల్ అయినదే, "మేడ్ ఇన్ ఇండియా" లేబుల్‌తో ఉన్నదే.

### చైనా నుంచి భారత్‌కు షిఫ్ట్ అవుతున్న ఆపిల్

ఈ గణాంకాలను బట్టి, ఆపిల్ %ం% ఆపిల్ సరఫరాదారులు ఇప్పుడు చైనా నుంచి భారతదేశానికి తరలి వస్తున్నారని తెలుస్తోంది. పెరుగుతున్న వాణిజ్య యుద్ధ ముప్పు మధ్య, ఆపిల్ తన తయారీ యూనిట్‌ను చైనా వెలుపల ఏర్పాటు చేయాలని గట్టిగా నిర్ణయించుకుంది. కొవిడ్ సమయంలో, "చైనా ప్లస్ వ్యూహం" అనుసరించిన గ్లోబ కంపెనీల్లో ఆపిల్ కూడా ఉంది. ఇప్పుడు, యూఎస్-చైనా మధ్య వాణిజ్య యుద్ధం ? విషయంలోనూ ఆ వ్యూహం పని చేస్తోంది. ఎందుకంటే, చైనాపై అమెరికా ప్రతీకార సుంకం 145 శాతం అమల్లో ఉంది. ఇదే సుంకం భారత్ మీద 26 శాతంగా ఉంది, దీనికి కూడా ఇప్పుడు 90 రోజుల విరామం ఉంది, ప్రస్తుతం 10 బేస్‌లైన్ టారిఫ్ మాత్రమే అమలవుతోంది. ట్రంప్ టారిఫ్ విధానం కారణంగా, భారతదేశం నుంచి అమెరికాకు ఐఫోన్ల రవాణా పెరిగింది. మనకు ఉన్న సమాచారం ప్రకారం,

డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల పెంపు ప్రకటనకు ముందే, భారత్‌లోని తన గిడ్డంగులను ఆపిల్ దాదాపుగా ఖాళీ చేసింది. నిల్వ కేంద్రాల్లో ఉన్న మొత్తం ఉత్పత్తులను యూఎస్‌కు చేరవేసింది. కేవలం మూడు రోజుల్లోనే (మార్చిలో).. ఐఫోన్లు, ఐపాడ్‌లు సహా ఇతర ఆపిల్ ప్రొడక్ట్స్‌తో నింపిన ఐదు రవాణా విమానాలను ఆపిల్ అమెరికాకు పంపిందని సమాచారం.

### 1.5 లక్షల కోట్ల రూపాయల విలువైన ఐఫోన్ల ఎగుమతి


భారతదేశంలో తయారయ్యే చాలా ఐఫోన్‌లను దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ చేస్తారు. భారతదేశంలో ఆపిల్ ప్రధాన సరఫరాదారులు ఫాక్స్‌కాన్, విస్ట్రాన్, పెగాట్రాన్, టాటా ఎలక్ట్రానిక్స్. 2025 మార్చి వరకు ఆపిల్ దక్షిణ భారతదేశం నుంచి 1.5 లక్షల కోట్ల రూపాయల (17.4 బిలియన్ డాలర్లు) విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసిందని, భారతదేశంలో మొత్తం ఉత్పత్తి పెరిగిందని కేంద్ర సాంకేతిక శాఖ మంత్రి ఏప్రిల్ 8న తెలిపారు.

ఆపిల్, ఇప్పుడు టైటానియం ప్రో మోడళ్లు సహా తన మొత్తం ఐఫోన్‌లను భారతదేశంలో అసెంబుల్ చేస్తోంది. భారతదేశంలో ఆపిల్ ఐఫోన్‌లను

తయారు చేసే ఫాక్స్‌కాన్, డిక్సన్ టెక్నాలజీస్ కేంద్ర ప్రభుత్వ PLI (ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్) స్కీమ్ కింద సబ్సిడీలు పొందాయి.

భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయా రీని ప్రోత్సహించడానికి

- విదేశీ పెట్టుబడు లను ఆకర్షిం చడా నికి కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలలో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.





# చంద్రుడిపై మానవ వ్యర్థాల సమస్య.. పరిష్కారం చెబితే రూ. 25 కోట్ల బహుమతి

: చంద్రుడు మానవాళి ఆకాంక్షలకు చిహ్నం, అంతరిక్ష పరిశోధనలకు కేంద్రం. దాదాపు అర్ధ శతాబ్దం నుంచి అమెరికా అంతరిక్ష సంస్థ నాసా చందమామ రహస్యాలను కనుగొనేందుకు వ్యోమగాములను పంపుతోంది.దఅయితే, ఈ పరిశోధనలు ఊహించని సమస్యను తెచ్చిపెట్టాయి. చంద్రుడిపై కుప్పలుగా పేరుకుపోయిన మానవ వ్యర్థాలు . ఈ సమస్యను పరిష్కరించేందుకు నాసా(%ఛీఱఞ%) వినూత్న ఆఫర్‌ను ప్రకటించింది. వ్యర్థాలను తొలగించే లేదా రీసైక్లింగ్ చేసే ఐడియాను సూచిస్తే, 3 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 కోట్లు) బహుమతిగా ఇస్తామని తెలిపింది.

సమస్య ఎలా మొదలైంది?

1969 నుండి 1972 వరకు నాసా అపోలో మిషన్‌ల ద్వారా చంద్రుడిపై ఆరు విజయవంతమైన ల్యాండింగ్‌లను నిర్వహించింది. ఈ మిషన్‌లలో వ్యోమగాములు చంద్రుడి ఉపరితలం నుండి రాళ్లు, నమూనాలను సేకరించి భూమికి తీసుకొచ్చారు. అయితే, లూనార్ మాడ్యూల్ లో స్థలం పరిమితం కావడంతో, వ్యోమగాములు అనవసరమైన వస్తువులను చంద్రుడిపై వదిలేసి వచ్చారు. వీటిలో మానవ వ్యర్థాలు (మల, మూత్రం వంటివి), ఆహార ప్యాకెట్లు, పాత సాధనాలు, మరియు ఇతర వ్యర్థ పదార్థాలు ఉన్నాయి. నాసా తాజా అంచనాల ప్రకారం, సుమారు 96 సంచుల వ్యర్థాలు చంద్రుడి ఉపరితలంపై చెల్లాచెదురుగా ఉన్నాయి.

నాసా యొక్క వినూత్న ఆహ్వానం

ఈ వ్యర్థాల సమస్యను పరిష్కరించేందుకు నాసా "లూనార్ సైకిల్ ఛాలెంజ్" పేరిట ప్రత్యేక పోటీని ప్రకటించింది. ఈ ఛాలెంజ్‌లో పాల్గొనేవారు చంద్రుడిపైని వ్యర్థాలను తొలగించే లేదా వాటిని నీరు, శక్తి, ఎరువు వంటి ఉపయోగకరమైన వనరులుగా మార్చే ఆలోచనలను సమర్పించాలి. గెలిచిన ఐడియాలకు 3 మిలియన్ డాలర్ల బహుమతిని అందజేస్తామని నాసా ప్రకటించింది. ఈ సవాల్ కేవలం చంద్రుడిపై వ్యర్థాలను శుభ్రం చేయడమే కాక, భవిష్యత్ అంతరిక్ష మిషన్‌లలో స్థిరమైన జీవన విధానాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని నాసా భావిస్తోంది.

ఎందుకు ఈ సమస్య ముఖ్యం?

చంద్రుడిపై వ్యర్థాలు కేవలం శుభ్రత సమస్య మాత్రమే కాదు, ఇది పర్యావరణ, శాస్త్రీయ దృక్కోణంలో కూడా కీలకమైన అంశం. వ్యర్థాలు చంద్రుడి సహజ స్థితిని దెబ్బతీసే అవకాశం ఉంది, ముఖ్యంగా భవిష్యత్‌లో చంద్రుడిపై స్థావరాలను నిర్మించాలనే నాసా యొక్క ఆర్టెమిస్ ప్రోగ్రామ్ లక్ష్యంతో. అదనంగా, ఈ వ్యర్థాలు చంద్రుడి ఉపరితలంపై సూక్ష్మజీవులను వ్యాప్తి చేసే ప్రమాదం ఉంది, ఇది భవిష్యత్ శాస్త్రీయ పరిశోధనలను ప్రభావితం చేయవచ్చు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా, నాసా చంద్రుడిని స్థిరమైన అంతరిక్ష పరిశోధన కేంద్రంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఇవీ సవాళ్లు..

అంతరిక్షంలో వ్యర్థ నిర్వహణ అనేది సంక్లిష్టమైన సవాల్. భూమిపై లాగా వ్యర్థాలను సులభంగా తొలగించడం లేదా రీసైక్లింగ్ చేయడం అంతరిక్షంలో సాధ్యం కాదు. వ్యోమగాములు తమ వ్యర్థాలను రీసైక్లింగ్ ద్వారా నీరు, ఆక్సిజన్ వంటి వనరులుగా మార్చుకుంటారు, కానీ చంద్రుడిపై ఈ వ్యవస్థలు ఇంకా అభివృద్ధి చెందలేదు. అపోలో మిషన్‌ల సమయంలో, స్థల పరిమితి కారణంగా వ్యర్థాలను చిన్న సంచుల్లో ప్యాక్ చేసి చంద్రుడిపై వదిలేసారు. ఇప్పుడు, ఈ వ్యర్థాలను తిరిగి భూమికి తీసుకురావడం లేదా అక్కడే రీసైక్లింగ్ చేయడం సాంకేతికంగా సవాల్‌తో కూడుకున్న పని.

భవిష్యత్ లక్ష్యాలు..

నాసా యొక్క ఆర్టెమిస్ ప్రోగ్రామ్ కింద, 2028 నాటికి చంద్రుడిపై స్థావరాలను నిర్మించి, మానవులను దీర్ఘకాలం నివసించేలా చేయాలనే లక్ష్యం ఉంది. ఈ లక్ష్యానికి వ్యర్థ నిర్వహణ వ్యవస్థలు కీలకం. లూనార్ సైకిల్ ఛాలెంజ్ ద్వారా వచ్చే ఐడియాలు చంద్రుడిపై వ్యర్థాలను నీరు, శక్తి, లేదా ఎరువుగా మార్చడమే కాక, అంతరిక్షంలో స్థిరమైన జీవన విధానాలను రూపొందించడంలో సహాయపడతాయి. ఉదాహరణకు, వ్యర్థాల నుండి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం లేదా నీటిని రీసైక్లింగ్ చేయడం వంటి సాంకేతికతలు భవిష్యత్ మిషన్‌లకు విప్లవాత్మకంగా మారవచ్చు.

ఛాలెంజ్ ఎవరు స్వీకరించవచ్చు?

నాసా ఈ ఛాలెంజ్‌ను ప్రపంచవ్యాప్తంగా అందరికీ తెరిచింది. విద్యార్థులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, లేదా సాధారణ పౌరులు ఎవరైనా తమ ఆలోచనలను సమర్పించవచ్చు. ఈ పోటీలో గెలిచిన ఐడియాలు నాసా యొక్క భవిష్యత్ మిషన్‌లలో అమలు చేయబడే అవకాశం ఉంది. ఇది కేవలం ఆర్థిక బహుమతి గురించి మాత్రమే కాదు, మానవాళి యొక్క అంతరిక్ష పరిశోధనలో భాగం కావడానికి ఒక అరుదైన అవకాశం. ఛాలెంజ్ కోసం దరఖాస్తు తేదీలు మరియు వివరాలు త్వరలో నాసా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

ఆసక్తికర వాస్తవాలు

వ్యర్థాల మొత్తం: అపోలో మిషన్‌ల సమయంలో సుమారు 96 సంచుల మానవ వ్యర్థాలు చంద్రుడిపై వదిలివేయబడ్డాయి, వీటితోపాటు 800కు పైగా ఇతర వస్తువులు (కెమెరాలు, సాధనాలు, బూట్లు) కూడా ఉన్నాయి. సూక్ష్మజీవుల ప్రమాదం: మానవ వ్యర్థాలు చంద్రుడిపై సూక్ష్మజీవులను వ్యాప్తి చేసే అవకాశం ఉంది, ఇది శాస్త్రీయ పరిశోధనలను కలుషితం చేయవచ్చు. చారిత్రక విలువ: ఈ వ్యర్థాలు కొంతమంది శాస్త్రవేత్తల దృష్టిలో "చారిత్రక ఆనవాళ్లు"గా పరిగణించబడుతున్నాయి, ఎందుకంటే అవి మానవుల చంద్ర యాత్రకు సాక్ష్యంగా నిలుస్తాయి. చంద్రుడిపై మానవ వ్యర్థాల సమస్య ఒక విచిత్రమైన, కానీ తీవ్రమైన సవాల్. నాసా యొక్క లూనార్ సైకిల్ ఛాలెంజ్ ఈ సమస్యను పరిష్కరించడమే కాక, అంతరిక్షంలో స్థిరమైన జీవనానికి మార్గం సుగమం చేస్తుంది. రూ. 25 కోట్ల బహుమతి ఆఫర్ ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కర్తలను ఆకర్షిస్తోంది, ఈ ఛాలెంజ్ ద్వారా వచ్చే ఐడియాలు చంద్రుడిని మరింత శుభ్రంగా, స్థిరంగా మార్చవచ్చు.

# ఇంటిని థియేటర్ చేసే స్మార్ట్ టీవీలు.. అమెజాన్‌లో బంపర్ ఆఫర్లు




యాప్ లు, ఫైల్స్ ను దాచుకోవడానికి అత్యధిక స్టోరేజీ కావాలనుకునే వారికి హైయర్ 55 అంగుళాల స్మార్ట్ టీవీ బాగుంటుంది. 2 జీబీ ర్యామ్, 32 జీబీ స్టోరేజీతో ఈ టీవీ అందుబాటులోకి వచ్చింది. తద్వారా పనితీరు చాలా వేగవంతంగా ఉంటుంది. హ్యాండ్స్ ఫ్రీ ఆపరేషన్ ఫీచర్ ద్వారా మీ ఆదేశాలను చక్కగా పాటిస్తుంది. తరచూ రిమోట్ కోసం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. 4 కే రిజల్యూషన్, బ్లూటూత్, వై-ఫై, యూఎస్బీ, ఈథర్నెట్, హెచ్ డీఎంఐ కనెక్టివిటీ ఎంపికలు అదనపు ప్రత్యేకతలు. 10.8 కిలోగ్రాముల బరువైన ఈ టీవీ ధర అమెజాన్ లో రూ.44,490 ధరకు అందుబాటులో ఉంది. తక్కువ బడ్జెట్ లో మంచి 55 అంగుళాల స్మార్ట్ టీవీ కావాలనుకునేవారికి హిస్సెన్స్ మంచి ఎంపిక. క్యూ ఎల్ఈడీ డిస్ ప్లే టెక్నాలజీ, 4కే రిజల్యూషన్, 60 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేటు, 8 మిల్లీ సెకన్ల ప్రతిస్పందన సమయం, బ్ల్యూటూత్, వై-ఫై, యూఎస్బీ, ఈథర్నెట్, హెచ్ డీఎంఐ కనెక్టివిటీ పోర్టులు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. అద్భుతమైన డిస్ ప్లే నాణ్యతతో అధునాతన లక్షణాలు కలిగిన ఈ టీవీ బడ్జెట్ కు ఎంతో అనుకూలంగా ఉం టుంది. అమెజాన్ లో ఈ టీవీని రూ.35,999కి కొనుగోలు చేయవచ్చు. ఇంటిలోనే కూర్చుని థియేటర్ ఉన్న అనుభవం కావాలనుకునే వారికి ఎల్జీ 55 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీ మంచి ఎంపిక. దీనిలోని 4కే అల్ట్రా హెచ్ డీ డిస్ ప్లే తో మంచి వీక్షణ అనుభవాన్ని పొందవచ్చు. ఏ5 ప్రాసెసర్ 4కే జెన్6 ప్రాసెసర్ తో చిత్రం నాణ్యత చాలా స్పష్టంగా ఉంటుంది. ఆపిల్ ఎయిర్ ప్లేతో మీ ఆపిల్ పరికరం నుంచి మీకు ఇష్టమైన కంటెంట్ ను నేరుగా టీవీలో చూడవచ్చు. అపరిమిత ఓటీటీ యాప్ కు యాక్సెస్ ఉండడంతో వినోదానికి ఢోకా ఉండదు. మంచి గేమింగ్ అనుభవం, ప్రీమియం లుక్, 14.1 కిలోల బరువు, బ్లూటూత్, వైఫై, యూఎస్బీ, హెచ్డీఎంఐ కనెక్టివిటీ తదితర ప్రత్యేతకలు ఉన్నాయి. అమెజాన్ లో ఈ టీవీని రూ.41,990కి కొనుగోలు చేసుకోవచ్చు. పానాసోనిక్ 55 అంగుళాల స్మార్ట్ టీవీ వివిధ రకాల ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. చక్కని రంగులతో చిత్ర చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నలుపు రంగు టీవీ మీ లివింగ్ రూమ్ కు ప్రత్యేక అందం తీసుకువస్తుంది. కేవలం 8 మిల్లీ సెకన్ల ప్రతిస్పందన సమయం, అప్లిగేషన్లు యాప్ లను తెరచినప్పుడు వేగవంతమైన ఇమేజ్ డెలివరీ, డాల్బీ ఆడియో బూస్టర్ తో మంచి సౌండ్ క్వాలిటీ, భారీ గేమ్ లను ఆడుకునే అవకాశం తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. కనెక్టివిటీ కోసం వై-ఫై, యూఎస్ బీ, హెచ్ డీఎం ఐ పోర్టులు ఉన్నాయి. 11.7 కిలోగ్రాముల పానాసోనిక్ టీవీని అమెజాన్ లో 42,990లకు కొనుగోలు చేయవచ్చు. తోషిబా 55 అం గు ళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి.

గదిలోని ఏ మూల నుంచి అయినా వీక్షించొచ్చు. డైనమిక్, స్పోర్ట్స్, పీసీగేమ్, ఎనర్జీ సేవింగ్, , ఫిల్మ్ మేకర్ తదితర మోడ్ లతో ఒకే స్క్రీన్ పై విభిన్న రకాల చిత్రాలను చూడవచ్చు. 4కే రిజల్యూషన్, 60 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేటు, కనెక్టివిటీ కోసం వైఫై, యూఎస్బీ, ఈథర్నెట్, హెచ్ డీఎంఐ పోర్టులు ఏర్పాటు చేశారు. 10.9 కిలోగ్రాముల బరువైన తోషిబా టీవీని అమెజాన్ లో 32,999కు అందుబాటులో ఉంది.

# టోయోటా ఇన్నోవా హైక్రాస్ కొనడానికి ఎంత డౌన్ పేమెంట్ చెల్లించాలి? EMI గురించి పూర్తి వివరాలేంటి?

: టోయోటా ఇన్నోవా హైక్రాస్ ఒక 7-సీటర్ కారు. టోయోటాకు చెందిన ఈ కారు బేస్ మోడల్ %+శ 7ూ=% (పెట్రోల్) కూడా మార్కెట్లో బాగా డిమాండ్ ఉంది. ఇన్నోవా హైక్రాస్ మోడల్ బెస్ట్ సెల్లింగ్ వేరియంట్. అలాగే ఈ కారు హైబ్రిడ్ వేరి యంట్ కూడా మార్కెట్లో ఉంది. ఇన్నోవా హైక్రాస్ ధర రూ. 19. 94 లక్షల నుంచి రూ. 31.34 లక్షల వరకు ఉంటుంది. ఈ కా రును కొనుగోలు చేయడానికి ఒకేసారి పూర్తి చెల్లింపు చేయడం అవసరం లేదు. బ్యాంకులు లోన్ మీద ఈ కారును కొనుగోలు చేయవచ్చు.

**EMI పై ఎలా కొనుగోలు చేయాలి Toyota Innova Hycross?**

టోయోటా ఇన్నోవా హైక్రాస్ బేస్ మోడల్ హైదరాబాద్లో ఆన్-రోడ్ ధర రూ. 24,82,864. దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో వాహనాలపై వేర్వేరు పన్నులు విధించడం వల్ల ఈ కారు ఆన్-రోడ్ ధరలో చాలా తేడా కని పించ వచ్చు. బ్యాంకు నుంచి కారును కొనుగోలు చేయడానికి తీసు కున్న లోన్పై దాదాపు 9 శాతం వడ్డీ వేస్తుంది, దీని వల్ల ఒక నిర్దిష్ట మొత్తాన్ని %జువీ×% రూపంలో బ్యాంకులో జమ చేయాల్సి ఉంటుంది. టోయోటా ఈ కారును కొనుగోలు చేయడానికి మీకు రూ. 20 లక్షల వరకు లోన్ లభిస్తుంది. లోన్ మొత్తం మీ క్రెడిట్ స్కోర్పై ఆధారపడి ఉంటుంది. మీ క్రెడిట్ స్కోర్ మెరుగైనది అయితే మీకు ఈ స్థాయిలో లోన్ లభిస్తుంది. లేదంటే తగ్గొచ్చు. అప్పుడు మీరు ఎక్కువ డౌన్ పేమెంట్ చేయాల్సి ఉంటుంది. అయితే మేం ఇక్కడ చెప్పేది అంచనా మాత్రమే. ఇంత తక్కువ డౌన్ పేమెంట్కు ఎవరూ అంగీకరించకపోవచ్చు. మినిమం ఈ కారు కొనుగోలుకు 2.5 లక్షల వరకు డౌన్ పేమెంట్ తీసుకుంటారు. టోయోటా ఇన్నోవా హైక్రాస్ కొనుగోలు చేయడానికి రూ. 2.32 లక్షలు డౌన్ పేమెంట్గా జమ చేయాల్సి ఉంటుంది. దీనికంటే ఎక్కువ మొత్తాన్ని జమ చేస్తే మీరు లోన్ కిస్తీని తగ్గించవచ్చు. టోయోటా ఇన్నోవా హైక్రాస్ కారును కొనుగోలు చేయడానికి 23,72,844 రూపాయలను మీరు నాలుగు సంవత్సరాలకు లోన్ తీసుకుంటే 9 శాతం వడ్డీతో ప్రతి నెలా రూ. 59,048 కిస్తీని బ్యాంకులో జమ చేయాల్సి ఉంటుంది. ఈ టోయోటా ఇన్నోవా హైక్రాస్ కారును కొనుగోలు చేయడానికి మీరు ఐదు సంవత్సరాలకు లోన్ తీసుకుంటే 60 నెలల వరకు ప్రతి నెలా 9 శాతం వడ్డీతో రూ. 49,256 కిస్తీని జమ చేయాల్సి ఉంటుంది. టోయోటా ఇన్నోవా హైక్రాస్ కారును కొనుగోలు చేయడానికి ఆరు సంవత్సరాలకు లోన్ తీసుకుంటే ప్రతి నెలా రూ. 42,772 కిస్తీ చెల్లించాల్సి ఉంటుంది. టోయోటా ఇన్నోవా హైక్రాస్ కొనుగోలు చేయడానికి ఏడు సంవత్సరాలకు లోన్ తీసుకుంటే, బ్యాంకు ఈ లోన్పై 9 శాతం వడ్డీ వేస్తే ప్రతి నెలా రూ. 38,177%జువీ×% గా జమ చేయాల్సి ఉంటుంది. టోయోటా



ఇన్నోవా హైక్రాస్ కొనుగోలు చేయడానికి మూడు సంవత్సరాలకు లోన్ తీసుకుంటే, బ్యాంకు ఈ లోన్పై 9 శాతం వడ్డీ వేస్తే ప్రతి నెలా రూ.75,456 గా జమ చేయాల్సి ఉంటుంది. వివిధ బ్యాంకుల నుంచి కారు లోన్పై ఈ కారును కొనుగోలు చేసినప్పుడు ఇక్కడ ఇచ్చిన సంఖ్యల్లో కొంత తేడా కనిపించవచ్చు. దీనికి లోన్ తీసుకునేటప్పుడు అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవడం అవసరం.

# శక్తి కావాలంటే, ఉత్సాహంగా ఉండాలంటే వీటిని తినాల్సిందే..! ఆరోగ్యానికి మస్తు మంచిదట!



మఖానా వేపిన తరువాత చాలా తేలికగా ఉండి తినడానికి సులభంగా ఉంటాయి. వీటిలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. ఎక్కువ కేలరీలతో ఉండే చిప్స్, స్నాక్స్ బదులుగా మఖానా తీసుకుంటే శరీరానికి నష్టమేమీ ఉండదు.

### బరువు పెరగకుండా చూడాలనుకునే వారికి ఇది మంచి ప్రత్యామ్నాయం.

మఖానాలో మొక్కల నుంచి లభించే ప్రోటీన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని కండరాలు తిరిగి తయారవ్వడానికి సహాయపడుతుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. తక్కువగా తిన్నా కడుపు నిండినట్లు అనిపిస్తుంది. మఖానాలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. తరచుగా మలబద్ధకంతో బాధపడేవారు మఖానాను రోజూ తినే అలవాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇది కడుపులో తేలికగా ఉండేలా చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.మఖానాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని హఠాత్తుగా పెంచదు. అలాగే తిన్న తరువాత చాలా సేపు ఆకలి కాకుండా ఉండేలా చేస్తుంది. దీని వల్ల అధికంగా తినకుండా నియంత్రించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు దీన్ని ఖచ్చితంగా డైట్‌లో చేర్చుకోవచ్చు.గుండెకు ఆరోగ్యం చేకూరుస్తుంది. మఖానాలో మెగ్నీషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. సోడియం తక్కువగా ఉండటం వల్ల గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. అంతేకాకుండా ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.



మఖానాలో ఉండే కెయంప్‌ఫెరాల్ అనే యాంటీఆక్సిడెంట్ చర్మానికి సంబంధించిన సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. వృద్ధాప్య ఛాయలు ఆలస్యంగా కనిపించేలా చేస్తుంది. చర్మం మెరిసేలా ఉండటానికి సహాయపడుతుంది.

# ఓర్నీ ఇదా అసలు కథ.. హైబీపీకి ప్రధాన కారణాలు ఇవేనట.. ఇలా చేస్తే దెబ్బకు రివర్స్..

ఉరుకులు పరుగుల జీవితం.. ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం, చెడు జీవనశైలి.. ఇవన్నీ ఆరోగ్యంపై పెను ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అధికర రక్తపోటు (హైపర్‌టెన్షన్) తో బాధపడుతున్న రోగుల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. హై బీపీ సమస్యను తేలికగా తీసుకుంటే.. క్రమంగా అది ప్రమాదకరంగా మారుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. గుండె సమస్యలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, పక్షవాతం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. అయితే.. ముఖ్యంగా చెడు జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. రక్తపోటు తరచుగా పెరగడం వల్ల మీ గుండె ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మీరు మీ గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటే, అధిక రక్తపోటుకు కారణమయ్యే కొన్ని సాధారణ కారణాల గురించి మీరు తెలుసుకోవాలి.. వీటిని నియంత్రించడం ద్వారా రక్తపోటు నుంచి బయటపడటంతోపాటు.. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు..



అధిక రక్తపోటుకు సాధారణ కారణాలు.. ఈ సమస్యను ఎలా అధిగమించాలి.. నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..

### అధిక ఒత్తిడి..

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, అధిక ఒత్తిడి తీసుకునే వ్యక్తులు అధిక రక్తపోటు సమస్యను ఎదుర్కొంటారు. ఇంకా, మద్యం సేవించడం లేదా ధూమపానం చేసే అలవాటు కూడా అధిక రక్తపోటు సమస్యకు దారితీస్తుంది.

### బరువు పెరుగుట..

నిరంతర బరువు పెరగడం లేదా ఊబకాయం కూడా అధిక రక్తపోటుకు ప్రధాన కారణం కావచ్చు. అంతేకాకుండా, మీరు జంక్ ఫుడ్ లేదా వేయించిన ఆహారాలు ఎక్కువగా తింటే, మీ రక్తపోటు పెరిగే అవకాశం ఉంది.మీరు అధిక రక్తపోటు సమస్య నుండి బయటపడాలనుకుంటే, మీరు ఆరోగ్యకరమైన సమతుల్య ఆహార ప్రణాళికను అనుసరించడానికి ప్రయత్నించాలి. అంతేకాకుండా.. వ్యాయామం చేయకపోయినా.. అది అధిక రక్తపోటుకు కారణం కావచ్చు.

### రక్తపోటును నియంత్రించే మార్గాలు..

మీరు మీ రక్తపోటును నియంత్రించుకోవాలనుకుంటే.. మొదట మీ ఒత్తిడిని నిర్వహించడం నేర్చుకోవాలి.మీ గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి, మీరు మద్యపానం లేదా ధూమపాన వ్యసనానికి వీడ్కోలు చెప్పాలి.అధిక రక్తపోటు సమస్య నుండి బయటపడటానికి, మీరు మీ పెరుగుతున్న బరువును కూడా నియంత్రించుకోవాలి.మంచి ఆహారం తీసుకోవడంతోపాటు.. అధిక రక్తపోటుకు గల కారణాలపై మీరు శ్రద్ధ వహిస్తే , మీ గుండె ఆరోగ్యం మెరుగుపడటం ప్రారంభమవుతుంది.